జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 07 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 121 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:57 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 'ది అమెరికా పార్టీ'

ఎట్టకేలకు మాస్క్ కొత్త పార్టీ ప్రకటన

ఎట్టకేలకు మస్క్ కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించేశారు. ఎక్స్ వేదికగా దీనిపై భిన్న స్పందనలు వస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' పాస్ అయితే మూడో పొలిటికల్ పార్టీ పెడతానని చెప్పారు మస్క్. ఈ నేపథ్యంలో రెండోసారి పోల్ ఎక్స్ వేదికగా

మిగతా1 2లో..

## ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల నమోదు మరోసారి ఆలస్యం

రాష్ట్రంలో కన్వీనర్ కోటా ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. కానీ తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ మరోసారి ఆలస్యం అవుతోంది. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా సాయంత్రం 4 గంటలకు మార్పు చేశారు. తాజాగా మరోసారి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను మార్పు

మిగతా 2లో..




## చంద్రబాబు కోసం 65 టీఎంసీలు

# ధారాదత్తం

- కృష్ణ నీళ్లను ఆంధ్రకు కట్టబెట్టే ప్రయత్నం
- చంద్రబాబుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం
- పాలమూరు రైతుల కడుపు కొడుతున్న సీఎం
- ప్రాజెక్టుల నిర్వహణపై శ్రద్ధ లేదు..
- నదీ జలాలపై పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం
- సీఎంకు సాగు నీరు అందించాలన్న సోయిలేదు
- తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ ఆన్ చేయాలి
- లక్షలాది మంది రైతులతో కలిసి ముట్టడిస్తాం
- ప్రజా బలమేంటో ప్రభుత్వానికి చూపిస్తాం

**మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం**

'భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాగునీటికే కాదు పలు జిల్లాల్లో త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో వర్షాలు కురవడం వల్ల కృష్ణ, గోదావరి నదుల్లో మే నెలలోనే వరదలు వచ్చాయి. రిజర్వాయర్లు , చెరువులు, చెక్ డ్యాములు నింపుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. జులై, ఆగస్టులో రావలసిన వరదలు మేలోనే వచ్చాయి. కృష్ణ, గోదావరి వరద నీళ్లను ఒడిసి పట్టుకుంటే 2 పంటలకు నీరందించే అవకాశం ఉంది. మోటర్లు ఆన్ చేసి ప్రాజెక్టుల నుంచి రిజర్వాయర్లు, చెక్ డాములు, చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. '
- మాజీ మంత్రి హరీష్ రావు



ప్రాజెక్టుల నిర్వహణపై శ్రద్ధ లేదు.. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నా రైతులకు నీరు అందించడం రేవంత్ రెడ్డికి ఎలాంటి సోయి లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది రైతులతో కలిసి కన్నెపల్లికి కదులుతామని.. మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిన్ని విడిచిపెట్టమని.. ప్రజాశక్తిలో ఉన్న బలం ఏంటో చూపిస్తామని ప్రకటించారు. నీళ్ల విలువ తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటే ఆ నీళ్లను మలుపుకునే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటారని.. పదేళ్లలో చేసింది అదేనని గుర్తుచేశారు. నీళ్ల విలువ తెలియని నాయకులు పాలకులుగా ఉండడంతో తెలంగాణ ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని రేవంత్ రెడ్డిని తప్పుబట్టారు.'మేడిగడ్డ బ్యారేజీ మొత్తం గేట్లు తెరచి ఉన్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. రోజుకు రెండు టీఎంసీల నీళ్లను కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి తీసుకోవచ్చు. ఈరోజు కాళేశ్వరం మోటర్లు ప్రారంభిస్తే 15 జిల్లాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. పదే పదే పాలమూరు బిడ్డ అని పెద్ద మాటలు మాట్లాడుతున్నాడు కానీ

మిగతా 2లో..



## ఇప్పటికీ కాలం చెల్లిన

# సంస్కరణలే

**ప్రపంచ సంస్థలలో సంస్కరణలు రావాలి**

### భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు
### 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న ప్రధాని మోదీ

ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు, అవి ఆధునిక రోజుల్లో తలెత్తుతున్న సవాళ్లకు సరిపోవని అన్నారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో శాంతి, భద్రత, గ్లోబల్ గవర్నెన్స్ సంస్కరణలపై ప్లీనరీ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. బ్రిక్స్ దేశాల నాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. 'గత శతాబ్దంలో ఏర్పడిన ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థలు కాలం చెల్లిన స్వభావాన్ని కలిగి ఉన్నాయి. ఎన్నో సంఘర్షణలు, మహమ్మారి నుండి ఆర్థిక సంక్షోభాలు, సైబర్ ముప్పుల వరకు సమకాలీన ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అవి విఫలమవుతున్నాయి. 20వ శతాబ్దంలో ఏర్పడిన ప్రపంచ సంస్థలు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోలేకపోతున్నాయి. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఘర్షణలు, మహమ్మారులు, ఆర్థిక సంక్షోభాలు లేదా సైబర్‌స్పేస్‌లో కొత్తగా ఎదురవుతున్న సవాళ్లు ఏవైనా, వీటి

మిగతా 2లో..

## చైనాలో అధికార మార్పిడి!?

- అధికారాలు బదలాయిస్తున్న జిన్‌పింగ్
- పదవీ విరమణ దిశగా అడుగులు

చైనాలో అధికార మార్పిడి ప్రచారానికి మరింత ఊతమిచ్చేలా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చర్యలు తీసుకుంటున్నారు. 12 ఏళ్లలో తొలిసారి తన అధికారాల్లో కొన్నిటిని చైనా కమ్యూనిస్టు పార్టీ విభాగాలకు అప్పగించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. పార్టీ విభాగాల పనితీరు మెరుగుపరిచేందుకు చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిటికల్ బ్యూరో నూతన

మిగతా 12లో..



## ఇంటర్మీడియట్‌కు డిప్లొమా కోర్సు సమానమే

**తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం**

తెలంగాణ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ అందించే డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ వంటి రెండేళ్ల డిప్లొమా కోర్సులు ఇంటర్మీడియట్ కోర్సులకు సమానమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఇంటర్మీడియట్‌కు డిప్లొమా కోర్సు

మిగతా 12లో..



## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?

- పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర
- కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో తెలుసు
- నాకాలం పంటలకు నీళ్లు అందిస్తాం
- కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు
- హరీశ్ రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం

పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే

మిగతా 12లో..



# నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..

- బిరాబిరా కృష్ణమ్మ పరుగులు
- పాలమూరులో శ్రీశైలం పరవళ్లు
- పొంచి ఉన్న భారీ వర్షం ముప్పు
- మరో నాలుగు రోజులు భారీ వర్షాలు!
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక

ఎగురు కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ బిరాబిరా పరుగులు తీస్తోంది. పాలమూరులో పరవళ్లు తొక్కుతూ శ్రీశైలం వైపు తరలివెళ్తోంది. మహబూబ్‌నగర్‌లోని జూరాల ప్రాజెక్టు నిండుకుంది. అన్ని గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ గలగల పారుతూ సవ్వడి చేస్తోంది. మూడు రోజులుగా కృష్ణా నది బేసిన్‌లో భారీ వర్షాలు పడుతుండడంతో నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతానికి ప్రాజెక్టుకు 1,12,500 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో జూరాల ప్రాజెక్టు 12 గేట్లను ఎత్తి స్పిల్‌వే ద్వారా 80,000 క్యూసెక్కుల

మిగతా 2లో..



## నిబంధనల్లో మార్పులేదు

**ఓటర్ల జాబితా సవరణపై ఈసీ**

బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై ఎన్నికల సంఘం (ఈసీ) ఆదివారం కీలక ప్రకటన చేసింది. ముందుగా జారీ చేసిన ఆదేశాల మేరకు కొనసాగనున్నట్లు స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయి నుంచి పకడ్బందీగా చేస్తున్నామని, నిబంధనల్లో ఎలాంటి మార్పులు ఉండవని తేల్చి చెప్పింది. ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో ఈ ప్రక్రియలో

మిగతా 12లో..

## నెలల తర్వాత బహిరంగంగా కనిపించిన ఖమేనీ

**ఇజ్రాయెల్‌తో దాడుల సమయంలో అజ్ఞాతంలోకి..**

ఖమేనీ ఆచూకీపై నెలకొన్న ఊహాగానాలకు ముగింపు నెలల తరబడి కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల నేపథ్యంలో అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ప్రచారం జరిగిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఎట్టకేలకు

మిగతా 12లో..

## యూరియా కొరతపై

# విచారణ జరపాలి

- బస్తా ధర రూ.325కు పెరిగింది
- యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ. 266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ. 325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో

మిగతా 2లో..



# సంపాదకీయం

## పార్టీలకు చెంపపెట్టు

సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెపి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేం దుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.



# ఇప్పటికీ కాలం చెల్లిన సంస్కరణలే

మొదటిపేజీ తరువాయి..

వద్ద పరిష్కారం లేదు" అని సమ్మిట్‌లో మోదీ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్లోబల్ సౌత్ ఎదుర్కొంటున్న నిర్లక్ష్యాన్ని హైలైట్ చేశారు. "గ్లోబల్ సౌత్ తరచుగా డబుల్ స్టాండర్డ్స్ కు గురైంది. అభివృద్ధి, వనరుల పంపిణీ లేదా భద్రత సంబంధిత సమస్యల గురించి గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. వాతావరణ ఆర్థిక సహాయం, స్థిరమైన అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వంటి సమస్యలపై, గ్లోబల్ సౌత్ తరచుగా కేవలం గుర్తుగా మాత్రమే మిగిలిపోయింది" అని అన్నారు.సమగ్రమైన, బహుళ అవసరాన్ని నొక్కి చెబుతూ ఇలా అన్నారు, "నేడు, ప్రపంచానికి కొత్త, బహుళ, సమగ్ర ప్రపంచ క్రమం ఉండాలి. ఇది ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలతో ప్రారంభం కావాలి. సంస్కరణలు కేవలం సాంకేతికంగా ఉండకూడదు, ప్రభావం కూడా కనిపించాలి."నిర్ణయం తీసుకోవడంలో మూడింట రెండు వంతుల మందికి ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రధాని మోదీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించే దేశాలు ఈ కీలక వేదికల నుంచి మినహాయించారని పేర్కొన్నారు. "20వ శతాబ్దంలో ఏర్పడిన ప్రపంచ సంస్థలలో మానవాళిలో మూడింట రెండు వంతుల మందికి తగిన ప్రాతినిధ్యం లేదు. నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సహకారం అందించే దేశాలకు నిర్ణయం తీసుకునే జాబితాలో చోటు దక్కలేదు. కేవలం ప్రాతినిధ్యం ప్రశ్న మాత్రమే కాదు, విశ్వసనీయత, ప్రభావశీలతకు సంబంధించిన ప్రశ్న. గ్లోబల్ సౌత్ లేకుండా, ఈ సంస్థలు సిమ్ కార్డ్ ఉన్న మొబైల్ లాగా ఉన్నాయి.. కానీ నెట్‌వర్క్ లేదు" అని ఎద్దేవా చేశారు. మార్పు అత్యవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు. "%ూ×% యుగంలో, సాంకేతికత ప్రతి వారం అప్‌డేట్ అవుతున్నప్పుడు, 80 సంవత్సరాలలో ఒక్కసారైనా గ్లోబల్ సంస్థ అప్‌డేట్ కాకపోవడం ఆమోదయోగ్యం కాదు. 21 శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20 శతాబ్దపు టైప్‌రైటర్ అమలు చేయలేదు." బ్రిక్స్ అనుకూలతను హైలైట్ చేశారు. "బ్రిక్స్ విస్తరణ, కొత్త స్నేహితుల చేరిక బ్రిక్స్ అనేది కాలానికి అనుగుణంగా మారగల ఒక సంస్థ అని నిరూపిస్తుంది. ఇప్పుడు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, %ఔబీ%, అభివృద్ధి బ్యాంకులు వంటి సంస్థలలో సంస్కరణల కోసం అదే సంకల్పం చూపించాలి" అన్నారు. జులై 6, 7 జూలై తేదీల్లో బ్రెజిల్‌లో జరుగుతున్న 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా దేశాల నాయకులతో పాటు కొత్త సభ్యులు ఈజిప్ట్, యూఏఈ, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా దేశాల నాయకులు పాల్గొన్నారు.ప్రధాన మంత్రి మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇతర నాయకులు రియో డి జనీరోలోని మ్యూజియం ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌లో బ్రిక్స్ ఫ్యామిలీ ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ %శ% లో ఈ బృందం "ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి, సాధారణ విలువలను ప్రోత్సహించడానికి సామూహిక నిబద్ధత"ను ధృవీకరించింది అన్నారు. ఆన్‌లైన్‌లో ఈ క్షణాన్ని పంచుకుంటూ, ప్రధాని మోదీ %శ%లో ఇలా రాశారు, "బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన సమ్మిట్‌లో బ్రిక్స్ సహచరులతో కలిసి సహకారం, ఉమ్మడి వృద్ధికి మా నిబద్ధతను చాటుకుంటున్నాం. మరింత సమగ్రమైన, సమానమైన ప్రపంచ భవిష్యత్తును రూపొందించడానికి బ్రిక్స్ సామర్థ్యాన్ని కలిగి ఉంది." అంతకుముందు, మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసాతో సమావేశమయ్యారు. సమ్మిట్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు అధ్యక్షుడు లులాకు కృతజ్ఞతలు తెలిపారు. "నా స్నేహితుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసాతో సమావేశం జరిగింది" అని తెలిపారు. "ఈ సంవత్సరం రియో డి జనీరోలో బ్రిక్స్ సమ్మిట్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు అధ్యక్షుడు లులాకు కృతజ్ఞతలు. బ్రిక్స్ ఆర్థిక సహకారం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తిగా ఉంది." బ్రిక్స్ సమ్మిట్‌లో, శాంతి, భద్రత, కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక విషయాలతో సహా కీలకమైన ప్రపంచ సమస్యలపై ప్రధాన మంత్రి మోదీ తన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది.

# నిండుకుండలా జూరాల ప్రాజెక్టు..



నీటిని విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగిస్తున్న ఐదు యూనిట్ల ద్వారా అదనంగా 30,000 క్యూసెక్కుల నీటిని వదులుతూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని సాగునీటి, తాగునీటి అవసరాల కోసం అధికారులు వివిధ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు తెలంగాణలో వర్షాలు విరామం ఇచ్చి పడుతున్నాయి. మే నెలాఖరున భారీగా పడిన వర్షాలు దాదాపు మూడు వారాలు విరామం ఇచ్చి జూన్ నెలాఖరులో పడగా.. మళ్లీ ఇప్పుడు జోరందుకున్నాయి. విరామం విరామం ఇచ్చి వర్షాలు పడుతుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ శుభవార్త ప్రకటించింది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా జూలై 6 నుంచి 9 తేదీలలో భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ వివరించింది. అల్పపీడనం ఏర్పడడంతో దీని కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. జూలై 7-8 తేదీలలో గరిష్ట ప్రభావం ఉంటుందని తెలిపింది. కొన్ని చోట్ల 150-220 మిల్లీ మీటర్ల చొప్పున వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. అతి భారీ వర్షంతో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని అలర్ట్ జారీ చేసింది.ఇతర జిల్లాల్లో ముసురుతో కూడిన మోస్తరు వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో రాబోయే 3 రోజుల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తన రిపోర్టులో తెలిపింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో అక్కడక్కడ తేలికపాటి జల్లుల కురుస్తాయని వివరించింది. జూలై 7-8 తేదీలలో రాజధాని హైదరాబాద్ ప్రాంతంలో ముసురుతో కూడిన తేలికపాటి.. మోస్తరు వర్షాలు పడతాయని వెల్లడించింది.



# 'ది అమెరికా పార్టీ'

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఆయన ప్రధాన ఎజెండా రెండు పార్టీలు అమెరికాలో ఒకటే. మీరు కొత్త పార్టీని కోరుకుంటున్నారు. ప్రజలకు స్వేచ్ఛను తిరిగి



అందించేందుకు ఇవాళ 'ది అమెరికా పార్టీ' రూపుదిద్దుకుంటుంది అంటూ మస్క్ ట్వీట్ చేశాడు. ఇక 249వ అమెరికా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పై సంతకం చేసిన సంగతి తెలిసిందే. ట్రంప్ మాజీ సహోదయోగి ఆయన ఎలోన్ మస్క్ ఈ బిల్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్ పాస్ అయితే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తానని చెప్పారు. ప్రజలను వన్ పార్టీ వ్యవస్థ నుంచి విముక్తి చేయడానికి ఆయన ఈ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇది రాజకీయంగా పెను సంచలనంగా మారింది. అమెరికా ప్రజల స్వేచ్ఛను తిరిగి అందించాలని తాను పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రధానంగా మస్క్ అమెరికాలో ఉన్న ప్రస్తుత రాజకీయ వ్యవస్థను విమర్శిస్తూ ఈ కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో కాదు ఏక పార్టీ వ్యవస్థలో మనం జీవిస్తున్నాం. వారి నుండి కోల్పోయిన స్వేచ్ఛను తిరిగి అందించడానికి ఏర్పాటు చేయనున్నట్లు మస్క్ అన్నారు. రానున్న రోజుల్లో 'ది అమెరికన్ పార్టీ' విజయం వరిస్తే అక్కడి రాజకీయాలు పూర్తిగా మారిపోతాయి. అయితే చాలా మంది ఎలోన్ మస్క్ మొగ్గు చూపుతున్నారు. అయితే ఇటీవలే మస్క్ అమెరికా ట్రంప్ పాలన పరిపాలన విభాగం %ణూ+జు% నుండి కూడా వైదొలిగిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన కొత్త పార్టీని ప్రకటించాడు.

# ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల నమోదు మరోసారి ఆలస్యం

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. సాయంత్రం 6 గంటల నుంచి నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నాయి. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 6 నుంచి 10 వరకు అవకాశం ఇచ్చారు. ఈ నెల 14, 15 తేదీల్లో తొలి విడత మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది. ఈ నెల 18లోపు మొదటి విడత సీట్లు కేటాయిస్తారు. ఈ నెల 25న రెండో ఫేజ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం కల్పించి 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 26,27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీలోపు సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేయనున్నారు. రెండో విడత కౌన్సిలింగ్ తరువాత స్టూడెంట్స్ ఈ నెల 31 నుంచి వచ్చే నెల 2వ తేదీల్లోపు తమకు కేటాయించిన కాలేజీల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అన్ని కాలేజీల నుంచి స్టూడెంట్స్ జాయినింగ్ సమాచారం తీసుకుని మిగతా సీట్లకు వచ్చే నెల 5 నుంచి స్లాట్ బుక్కింగ్ చేపట్టనున్నట్టు టీజీఈఏపీసెట్ అడ్మిషన్స్ కమిటీ ప్రకటించింది. వచ్చే నెల 5న మూడో విడత కౌన్సిలింగ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం ఇచ్చి 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 6,7 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరిస్తారు. వచ్చే నెల 10వ తేదీలోపు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. 3 విడతల కౌన్సిలింగ్ పూర్తైన తరువాత ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించనున్నట్టు అడ్మిషన్స్ కమిటీ పేర్కొంది. ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఆగస్టు 18,19 తేదీల్లో ఆప్షన్లను తీసుకుని ఆగస్టు 22వ తేదీలోపు సీట్లకేటాయింపును పూర్తి చేయనుంది. ఎప్‌సెట్ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తి అవ్వగా, మే నెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను పూర్తి చేశారు. ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, ఇంజినీరింగ్ విభాగంలో 2.07 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. తెలంగాణ వ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

# చంద్రబాబు కోసం 65 టీఎంసీలు ధారాదత్తం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి పాలమూరు రైతుల కడుపు కొడుతున్నాడని విమర్శించారు. రేవంత్ పదే పదే పాలమూరు బిడ్డ అని పెద్ద మాటలు మాట్లాడుతున్నాడు. కానీ పాలమూరు రైతుల కడుపు కొడుతున్నాడు.'శ్రీశైలంలో వరద మే30వ తేదీన వచ్చింది. వరద వచ్చి 36 రోజులైనా ఇప్పటివరకు కల్వకుర్తి మోటర్లు రేవంత్ రెడ్డి ఆన్ చేయలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక కృష్ణాలో అతి తక్కువ నీళ్లు వాడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. చంద్రబాబు కోసం 65 టీఎంసీలను రేవంత్ రెడ్డి ధారా దత్తం చేశారని మండిపడ్డారు. కృష్ణ నీళ్లను ఆంధ్రకు వదిలిపెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. చంద్రబాబుతో ఉన్న చీకటి ఒప్పందం ఏంటి రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. 'మహబూబ్ నగర్ జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించి ఆంధ్రలో మూడో పంటకు నీళ్లు వదిలారు. ఈసారి కూడా ఆంధ్రకు నీళ్ళొదిలే ప్రయత్నం చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు మోటర్లు ప్రారంభించక పోతే వేలాదిమంది రైతులతో ప్రాజెక్టు వద్దకి వెళ్లి మోటర్లు ఆన్ చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. గోదావరి జలాల్లో మాత్రమే కాకుండా కృష్ణా నీటిని సైతం రేవంత్ సర్కారు పూర్తిగా వినియోగించుకోవడం లేదని హరీశ్ నిప్పులు చెరిగారు. పాలమురు బిడ్డనని పదేపదే చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ జిల్లా రైతులకు నీళ్లివ్వకుండా కడుపు కొడుతున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బీమా ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మే 28న జూరాలకు వరద వచ్చిందని, బీఆర్ఎస్ స్థానిక నాయకులు ప్రశ్నిస్తే జూన్ 12న ఒక మోటరు, జూన్ 25న ఒక మోటర్‌ను ప్రారంభించారని గుర్తుచేశారు. గతంలో జూరాలకు రేపు నీళ్లు వస్తాయంటే ఈ రోజే నీళ్లను తీసుకునేందుకు సిద్ధంగా ఉండే వాళ్లమని గుర్తుచేశారు. బీమాలో 20 రోజులు ఆలస్యంగా, కోయిల్‌సాగర్‌లో కూడా 15 రోజులు ఆలస్యంగా మోటర్లు ప్రారంభించారని మండిపడ్డారు. జూరాల లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కి గ్రావిటీ ద్వారా నీళ్లు పారుతాయని, కానీ వాటిని కూడా తీసుకోవడంలో రేవంత్‌రెడ్డి సర్కారు విఫలమైందని విమర్శించారు. అదేవిధంగా శ్రీశైలానికి వరద మే 30న ప్రారంభమైందని, జూలై 6 నాటికి 36 రోజులైనా ఇప్పటివరకు కల్వకుర్తి ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేయలేదని మండిపడ్డారు. నాటి తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు కల్వకుర్తి ప్రాజెక్టును పట్టించుకోకపోతే కేసీఆర్ వచ్చిన వెంటనే దాన్ని పూర్తి చేసి మూడు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చారని గుర్తుచేశారు. చంద్రబాబుకు పోయినసారిలాగా మళ్లీ కృష్ణలో నీళ్లను వదిలేస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడ్డాక కృష్ణాలో అతి తకువగా అంటే 28 శాతం నీటి వాటానే వాడుకున్నది ఘనత వహించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని మండిపడ్డారు. చంద్రబాబు కోసం 65 టీఎంసీలను రేవంత్‌రెడ్డి ధారాదత్తం చేశారని విమర్శించారు. ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల పాలమూరులో క్రాప్ హాలిడే ప్రకటించి 65 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు వదిలి రేవంత్‌రెడ్డి గురుదక్షిణ చెల్లించుకున్నారని మండిపడ్డారు. 'కృష్ణా నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా? చంద్రబాబుతో మీకున్న చీకటి ఒప్పందం ఏమిటి రేవంత్‌రెడ్డీ?' అని నిలదీశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రాప్ హాలిడే



ప్రకటించి ఆంధ్రలో మూడో పంటకు నీళ్లు వదిలారని, ఈసారి కూడా ఆంధ్రాకు నీళ్లొదిలే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా పాలమూరు జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆక్షేపించారు. వస్తున్న వరదను మళ్లించి రిజర్వాయర్లు, చెరువులు నింపి రైతులకు నీరిచ్చే అవకాశం ఉన్నదని, తద్వారా 3లక్షల పదివేల ఎకరాల్లో పంట పండుతుందని, ఆ తెలివి ఈ ప్రభుత్వానికి లేదా? అని నిప్పులు చెరిగారు. కేసీఆర్ 10 లక్షల ఎకరాల మాగాణిగా పాలమూరు జిల్లాను మార్చారని, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాలను మోడ్రలైజేషన్ చేసి సాగునీరు అందించారని, పాలమూరు ప్రాజెక్టును సిద్ధం చేసి పెట్టారని చెప్పారు. తుదిదశ పనులను పూర్తిచేసి నీళ్లిచ్చే తెలివి కాంగ్రెస్ సర్కారుకు లేదని విమర్శించారు. వెంటనే కల్వకుర్తి మోటర్లు అన్ చేయకపోతే మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు, రైతులను తీసుకొని వెళ్లి మోటర్లు ప్రారంభిస్తారని చెప్పారు. 'రైతులతో ప్రజా ఉద్యమానికి బయలుదేరుమంటారా? మోటర్లను మీరు ప్రారంభిస్తారా?' అని హెచ్చరించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ పిల్లర్లు కుంగిన ఐదురోజుల్లోనే అగమేఘాలపై చేరుకొన్న ఎన్డీఎస్‌ఏ బృందం.. అదే గోదావరిపై పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయి రూ. 2000 కోట్ల నష్టం జరిగినా ఎందుకు స్పందించడం లేదని హరీశ్ నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ, సుంకిశాల కుప్పకూలినా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అంటే కాళేశ్వరానికి ఓ నీతి? పోలవరం, ఎస్ఎల్‌బీసీకి మరోనీతా? ఇదెక్కడి న్యాయం? ఇదేం దుర్మార్గం? అని నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మైత్రి బంధంతోనే కాంగ్రెస్ సర్కారును బీజేపీ వెనకేసుకొస్తున్నదని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని స్పష్టంచేశారు. కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీలో కొట్లాడుతూ గల్లీలో చేతులు కలుపుతున్నాయని ఎద్దేవాచేశారు. ఎన్డీఎస్‌ఏ అసలు దేశం మొత్తం కోసం పనిచేస్తున్నదా? కేవలం కాళేశ్వరం కోసం పనిచేస్తున్నదా? అర్థంకావడంలేదని విమర్శించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కూలిపోతే తిరిగి నిర్మిస్తున్నారని, కానీ కాళేశ్వరం విషయంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి మేడిగడ్డకు రిపేర్ చేయించాలని, తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడాలని డిమాండ్ చేశారు. అక్షయపాత్ర లాంటి కాళేశ్వరంపై కక్షగడితే తెలంగాణ చరిత్ర క్షమించబోదని హెచ్చరించారు. వారం పది రోజుల్లో కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్‌చేయకపోతే కేసీఆర్ నేతృత్వంలో లక్షలాది రైతులతో కలిసి కదిలి వెళ్లి కన్నెపల్లి మోటర్లు ఆన్‌చేస్తామని హరీశ్ హెచ్చరించారు. పరిస్థితి అంత తీవ్రరూపం దాల్చకముందే నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ ఆదేశం మేరకే తాను ఈ ప్రెస్‌మీట్ పెట్టినట్టు తెలిపారు. తానే స్వయంగా నాయకత్వం వహించి అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది రైతులను కలుపుకొని వస్తానని, శనివారం తనను కలిసిన ఎమ్మెల్యేలతో కేసీఆర్ చెప్పినట్టు హరీశ్ గుర్తుచేశారు. 'వారంలో ఆన్ చేస్తేనేమో చేయండి.. లేదంటే రైతుల కోసం ఎంతదూరమైనా వెళ్తాం' అని హెచ్చరించారు.వరద జలాలను ఒడిసిపట్టకుండా బీఆర్ఎస్‌పై బురదజల్లుతూ ప్రభుత్వం, మంత్రులు పబ్బం గడుపుతున్నరు. కేసీఆర్‌పై కోపంతో, కడుపు మంటతో కరువును పారదోలే కల్పతరువు కాళేశ్వరంపై కుట్రలు చేస్తున్నరు. దుగ్ధతోనే ప్రాజెక్టును వదిలేసింద్రు. మీకు మాపై కోపముంటే తీర్చుకోండి.. ఎన్ని కేసులైనా పెట్టుకోండి. కానీ రైతులకు మాత్రం అన్యాయం చేయకండి.ఎగువ రాష్ట్రాల్లో మంచి వర్షాలు కురవడంతో కృష్ణా, గోదావరి నదులకు జూలై, ఆగస్టులో రావాల్సిన వరదలు మే నెల నుంచే వస్తున్నయి. మోటర్లను ఆన్ చేసి చుక్కచుక్కనూ ఒడిసిపట్టి రిజర్వాయర్లు, చెరువులు, చెక్‌డ్యామ్‌లను నింపుకొనే అవకాశం ఉన్నా కాంగ్రెస్ సర్కారు కావాలనే నీళ్లను వదిలిపెడుతున్నది. మొదటి పంట సకాలంలో వేసుకోవడంతోపాటు, రెండు పంటలకు నీరందించే అవకాశమున్నా గుడ్లప్పగించి చోద్యం చూస్తున్నది.. ఉద్దేశపూర్వకంగానే నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు.

# యూరియా కొరతపై విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి..

యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ఇచ్చోడ రూరల్ జులై 6, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మం డల కేంద్రంలోని స్థానిక సిరికొం డ బస్టాండ్ సమీపంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ని ఘ ణంగా జరుపుకున్నారు. ఇ చ్చోడ మండల గౌరవ అధ్య క్షులు



మచ్చ వెంకటేష్ ఆధ్వ ర్యంలో ఆదివారం బాబు జగ్జీ వన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకొని బాబు జగ్జీవన్ రామ్ యొక్క చిత్రప టానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బాబు జగ్జీవన్ రావ్ క మిటీ సభ్యులు నగేష్, సాయి రాం, అజయ్, నందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

**బాధన్ కుర్తి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా**

**మార్నింగ్ వాక్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

ఖానాపూర్ జూలై 6( ప్రజా జ్యోతి )

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఆదివారం ఖానాపూర్ మండలంలోని బాధన్ కుర్తి



గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజల్లో మమేకమై సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. గ్రామాలలో రోడ్డు, డ్రైనేజీల, నీటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

రామకృష్ణాపూర్, జులై 06(ప్రజాజ్యోతి):

జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుండి మందమరి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.. బైక్ ర్యాలీని మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ.ఐలయ్యల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ఏఐసీడబ్ల్యూఫ్ జాతీయ కార్యదర్శి అల్లి.రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను సవరించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని, పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఐదమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, రైతులకు కనీసం మద్దతును ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం




చేయాలని అన్నారు. బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు కూడా ఈ సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని వ్యతిరేకిస్తుంటే బిజెపి ప్రభుత్వం బాటలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేమేం తక్కువ కాదన్నట్లు పది గంటలకు వరకు పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు.మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాటే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు. మహిళలను భూగర్భంలో మూడు షిఫ్టుల్లో పని చేయించే విధంగా ఉద్యోగ భద్రత లేని ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ఉ ద్యోగాలను సృష్టించబోతున్న మోడీ ప్రభుత్వంతోపాటు పని గంటల పెంపును తీసుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా ఈ సమ్మె నిర్వహించాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక.వెంకటేష్, నాగవల్లి.శ్రీధర్, నామాని.సురేష్ పసునూటి.శ్రీకాంత్, లింగాల.రమేష్, కవ్వ.చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్.అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ప్రతిచోట ఘనం గా నిర్వహించండి

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జ న్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించండి

### 30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజ పెద్దలను సన్మా నించండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి)

పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు,మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినో త్సవం ను నేడు సోమవారం జిల్లాలో ప్రతి చోట ఘనంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆది వారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ నేడు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వే డుకలను, పద్మశ్రీ అవార్డు గ్రహీ త మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా గ్రామ గ్రామాన, మండ ల, జిల్లా, బస్తీ, కేంద్రాలలో ఎ మ్మార్పీఎస్ 31 ఆవిర్భావ ది నోత్సవం వేడుకలను ప్రతి మా దిగ వాడల్లో పండగ వాతావర ణం తలపించే విధంగా ఘనం గా నిర్వహించాలని కోరారు. 30 ఏళ్ల పోరాటానికి సమాజ మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సా ధించామని, అలాగే ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు మంద కృ ష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏ ళ్లలో సమాజం పట్లమనవంతు బాధ్యతతో మానవీయ దృక్ప థంతో, సామాజిక బాధ్యతతో అనేక పోరాటాలు చేసి అన్ని వ ర్గాలకు ఆ ఫలాలు అందిం చ డం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య వికలాం గులు,



వితంతువుల ఆసరా పె న్షన్లు, ఆరు కిలోల బియ్యం మ హిళల రక్షణకు ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లు, అన్ని వర్గాలకు ఎక్కడ అ న్యాయం జరిగినా మన వంతు బాధ్యత నిర్వహించిన చరిత్ర దండోరా ఉద్యమానికి ఉన్నది కావున నేడు మన ఉద్యమాని కి అండగా నిల బడ్డ సమాజం లోని, అన్ని కులాలకు, అన్ని వ ర్గాల ప్రతినిధులకు సన్మానం ఘనంగా చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి మ డిపల్లి మనోజ్ మాదిగ, సీని యర్ నాయకులు తందూరి వి నయ్ సాగర్, గుర్రాల ఆశన్న, ఇండ్ల ఎల్లన్న, ఆరెపల్లి గణేష్ ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్య కాంత్, కొల్లూరి శంకర్, పెద్దింటి సూర్యప్రసాద్, కడదారపు పో చన్న, రోడ్డ గంగన్న, బొల్లారపూ విట్టల్, రోడ్డ రమేష్, కొమ్ము కిర ణ్, పుల్లూరి ప్రణయ్, తదితరు లు పాల్గొన్నారు.

# సంఘాలకు అండగాప్రభుత్వం

### పది కుల సంఘాలకు అభివృ ద్ధి నిధులు

### ఒక్కో సంఘానికి రూ.5 లక్షల చొప్పున రూ.50 లక్షలు మం జూరు

### సంఘ నాయకులకు ప్రొసిడింగ్ కాపీలు అందించిన కంది శ్రీని వాస రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం కుల సంఘా లకు అండగా నిలుస్తూ మరింత వాటి బలోపేతానికి కృషి చేస్తుందని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చా ర్జి కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. ఆయా సంఘాల కమ్యూని టీహాల్ ల నిర్మాణం, మౌళిక వ సతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డికి నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్ డీఎఫ్) కేటాయిం చగా, కంది శ్రీనివాస రెడ్డి ని యోజకవర్గంలోని పది కులాల సంఘాలకు గాను ఒక్కోదానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.50 లక్షల నిధులు కేటా యిం చినట్లు తెలిపారు. ము న్నూరు కాపు, రెడ్డి, రజక, ము దిరాజ్, నాయి బ్రాహ్మణ, గంగ పుత్ర, మాదిగ, మాల, గోండ్, లంబాడ కుల సంఘాల భవ నాలు, నిర్మాణాలు , వివిధ రకాల మౌళిక వసతులు కల్పిం చేందుకు ఈ నిధులను కేటా యించినట్లు తెలిపారు. ఆది వారం పలు సంఘాల నాయ కులకు కంది శ్రీనివాస రెడ్డి తన క్యాంపు కార్యాలయం ప్రజాసే వా భవన్ లో ప్రొసి డింగ్ కాపీ లు అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తోందని




తెలిపారు. పేద లు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద పీత వేస్తోంద ని గుర్తు చేశారు. ఈ నిధులు మంజూరు కావడంలో గత ఇం చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జి ల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు తో పాటు ప్రభుత్వ పె ద్దలందరి కృషి ఎంతో ఉ ందని పేర్కొన్నారు. వారి సహకారం తో నియోజక వర్గం లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతా మని భరోసా ఇచ్చారు.కమ్యూ నిటీ హాళ్లలో చేపట్టనున్న వివి ధ అభివద్ధి పనుల నిమిత్తం కంది శ్రీనివాస రెడ్డి నుంచి ప్రొసి డింగ్ కాపీలు అందుకున్న పది కుల సంఘాల నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల సంఘాల అ భ్యున్నతి కోసం నిధులు మం జూరు చేయడం హర్ష నీయ మ న్నారు. ఇందుకు కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కుల సంఘాల నాయకులు పె ద్ద ఎత్తున తరలి రావడంలో ప్రజా సేవా భవన్ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు ప్రజలు అప్ర మత్తత ప్రధాన అస్త్రం

ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి)

రానున్న భవిష్యత్తు ప్రపంచం లో సైబర్ నేరాలకు గురైన ప్రజ లు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన ఖ చ్చితంగ కలిగి ఉండాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం నుండి ఒక పత్రిక ప్రకట న విడుదల చేస్తూ, సైబర్ నేరా లకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. ముఖ్యంగా సైబర్ నేరా లకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి ర ప్పించే అవకాశం ఎక్కువగా ఉ న్నందున గోల్డెన్ హవర్ లో ఫి ర్యాదు చేయడం చాలా ము ఖ్యమైనదని తెలిపారు. సమా జంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీ డియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజి టల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడి ట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కు వగా జరుగుతున్నదని,ప్రజల కు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్త మ మార్గమని తెలిపారు. వా ట్సాప్ గ్రూపుల లో ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసు కోకుండా ఉ ండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుంద ని, ఇలాంటి వాటికి గురైనప్పు డు వెంటనే జిల్లా పోలీస్ యం [illegible] సంప్రదించాలని తె లిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెం ట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశ తో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అన వసరంగా ఇతరుల వ్యక్తులకు, క్రెడిట్




కార్డు ఓటిపి నంబర్ ల ను తెలియజేయడం వల్ల డ బ్బు నష్ట పోతున్నారనే విష యాన్ని తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా లో గత వారం రోజులుగా మోదైన పలు కేసుల వివరాలు

ఉట్నూర్ లో తన సోదరుడి ఫోటోతో ఉన్న వాట్సాప్ ద్వా రా బాధితునికి డబ్బులు అడ గక 50 వేల రూపాయలను బాధితుడు సైబర్ క్రైమ్ నింది తునికి పంపడం జరిగింది.

బోథ్ మండలం లో ఆన్లైన్ లో ఇన్స్టాగ్రామ్ లో వ్యాపారం ని మిత్తం చేసి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మోసం చే సి బాధితుని వద్ద నుండి 35 వేల రూపాయలను తీసుకో వ డం జరిగిందని, తదుపరి ఎ లాంటి సంబంధం లేకుండా వ్య వహరించడం జరుగుతుంద ని తెలిపారు. ఆదిలాబాద్ లోని జైనథ్ మండలం లో రిలయన్స్ లోను వచ్చిందని,తక్కువ రేట్ లో అప్రూవల్ జరిగిందని బాధి తుతనికి నమ్మబలికి బాధితు ల వద్దనుండి దాదాపు 30 వేల రూపాయలను తిరస్కరించ డం జరిగింది. అదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు లో ఒక బాధితునికి సింగపూర్ లో ఉద్యోగం వచ్చిందని నమ్మబ లికి తన యొక్క వీడియోలను యూట్యూబ్ లో చూపించి 30 వేల రూపాయలను క్రెడిట్ కా ర్డు ద్వారా తీసుకోవడం జరిగిం దని బాధితుడు వాపోయాడు.

## గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి..

**నూకల శ్రీనివాస్, ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ చెన్నూరు**

ప్రజాజ్యోతి జులై 06(చెన్నూరు)

గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ ఆదివారం రోజున చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు యూనియన్ ప్రెసిడెంట్ నూకల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను పశువుల సంత ఆవరణలో ఉంచి ఆన్లైన్ ఇసుక రవాణాను సైతం పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం బతుకమ్మ వాగులో ఏర్పాటు చేసిన క్వారీలో ఇసుకలో మట్టి శాతం అధికంగా ఉన్నందున వినియోగదారులు తమను దూశిస్తున్నారని, పట్టణ సమీపంలోనే గోదావరి నది ఉన్నప్పటికీ, నాణ్యమైన ఇసుక ప్రజలకు అందడం లేదని వారన్నారు. గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు విషయమై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశామని, వెంటనే ఆయన స్పందించి



గోదావరి నదిలో క్వారీ ఏర్పాటు చేయాలని అప్పటి వరకు ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

## ప్రజలను మోసం చేసినా, చీ టింగ్ చేసినా, పత్రాలు ఫోర్జరీ చేసినా కటకటాలు తప్పవు

ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపిన వివరాల ప్ర కారం, ఆదిలాబాద్ పట్టణంలో ని బృందావన్ కాలనీకి చెందిన నిందితురాలు దాసరి జ్యోతి (57), రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తూ, గెడం దేవిదాస్, గెడం జ్యోత్స్న దంపతుల నుం డి రూ. 3,30,000/- వసూలు చేసి నకిలీ పత్రాలతో మోసగిం చి నట్లు వెలుగులోకి వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం, గె డం దేవిదాస్, గెడం జ్యోత్స్న దంపతులు దాసరి జ్యోతిని సంప్రదించి ఒక ప్లాటు కావాల ని కోరారు. దాసరి జ్యోతి వారి కి ఖానాపూర్ గ్రామ శివార్లలో సర్వే నంబర్ 68/100/2 లో 764 నంబర్ గల (30%శ%40) ప్లా టును చూపగా, వారు దానిని ఇష్టపడ్డారు. 20.11.2022న, ప్లాటు ధర రూ. 3,30,000/-గా నిర్ణయించి అమ్మకపు ఒప్పం దం చేసుకున్నారు. గెడం దేవి దాస్ రూ. 1,50,000/-ను దాస రి జ్యోతికి చెల్లించారు. మిగిలి న రూ. 1,80,000/- రిజిస్ట్రేష న్ రోజున చెల్లించడానికి అంగీ కరించారు. ఈ ఒప్పందం ఎలు గు ప్రేమెందర్ సమక్షంలో జరి గింది. తరువాత, దాసరి జ్యోతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దే శ్యంతో ఒక పథకం



వేసింది. ఆ మె తన భాగస్వామి మరొక నిందితుడు మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషాతో కలిసి రోడ్డ నర్సింహులు, రోడ్డ రవి, రోడ్డ నాగ లింగు, రోడ్డ రమేష్ పేర్లతో జనరల్ పవర్ ఆఫ్ అ టార్నీనని పేర్కొంటూ నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టిం చి, మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషా పేరు మీద రిజిస్ట ర్ అయినట్లు చూపింది.

12.04.2023న, ఒప్పందం ప్రకారం, దాసరి జ్యోతి గెడం దేవిదాస్ నుండి మిగిలిన రూ. 1,80,000/-ను తీసుకుని,సర్వే నంబర్ 68/100/2లోని 708 నంబర్ గల వేరొక ప్లాటును గెడం జ్యోత్స్న పేరు మీద రిజి స్టర్ చేసింది, ఇది అసలు ఒ ప్పందంలో లేని ప్లాటు. నిజాని కి ఈ ప్లాటు అసలు లేనేలేదు, ఆమె భాగస్వామితో కలిసి సృ ష్టించిన నకిలీ పత్రాలు. ఆ త ర్వాత దాసరి జ్యోతి రూ. 1,00,000/-ను మహమ్మద్ కలీమ్ కు తన వాటాగా ఇచ్చిం ది. రిజిస్ట్రేషన్ అయిన తర్వా త, దంపతులు ఆ నంబర్ తో ప్లాటు లేదని, దాసరి జ్యోతి నకిలీ పత్రాలు సృష్టించి మో సం చేసిందని తెలుసుకున్నా రు. వారు ఆమెను సంప్రదించ గా, ఆమె మరో సర్వే నంబర్ 68/8లో మరో ప్లా టును తమ పేరు మీద రిజిస్టర్ చేయడానికి సమయం ఇవ్వమని కోరింది. 29.01.2025న, ఆమె ఫిర్యా దిని రిజిస్ట్రేషన్ కార్యా లయా నికి తీసుకెళ్లింది, కానీ రిజిస్టర్ చేయలేదు. ఆమె గతంలో నకి లీ పత్రాలతో మోసం చేసినం దున, వారు డబ్బు తిరిగి ఇవ్వ మని అడగగా, ఆమె పారిపో యి డబ్బు చెల్లించకుండా మో సగించింది. నిందితులు దాసరి జ్యోతి, మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషా ఒక ప్లాటుకు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి, గెడం జ్యోత్స్న నుం డి రూ. 3,30,000/- తీసుకుని మోసం చేశారు. ఈ సందర్భం గా వీరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసి నిందితురాలని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవి ధంగా బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీ సు యంత్రాంగాన్ని సంప్రదించా లని పోలీస్ యంత్రాంగం మో సం చేసిన వారిని ఫోర్జరీ చేసిన వారిని చీటింగ్ చేసిన వారిని విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభు త్వ ధ్యేయం

### ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

### సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపి ణీ

ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి)

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యే యం అని ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వ చ్చిన ఆర్థిక సహాయం చెక్కుల ను ఆయన లబ్దిదారులకు అం దించారు. మొత్తం రూ 3లక్షల





26వేల విలువ గల 8 చెక్కుల ను ఆయన తన క్యాంపు కా ర్యాలయం ప్రజాసేవాభవన్ లో లబ్దిదారులకు అందించారు. బొక్కలగూడ కు చెందిన అర్షి యా అంజుమ్ 60వేలు,బుద్దె వందన, లాండసాంగ్వి 28 వే లు, సౌజన్య, యాపల గూడ 26,500, సురేఖ, కౌట రూ 60 వేలు ,జ్యోతి వాఘాపూర్ 24 వేలు, నఫీస్ ఫాతిమా మసూ ద్ నగర్ రూ60 వేలు, సునైద్ తాటిగూడ 42వేల 500 లు , వాఘాపూర్ కు చెందిన యాద మ్మ 25వేలు విలువ గల చెక్కు లను అందించారు. కాంగ్రెస్ ప్ర భుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వారికి అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. సీఎంఆర్ ఎఫ్ నిధు ల సహాయం కోసం తన క్యాం పు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించు కున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు. తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చె క్కులు విడుదలయ్యేలా కృషి చేస్తానన్నారు. అటు చెక్కులు తీసకున్న వారు ప్రభుత్వానికి కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు అభిమానులు పాల్గొ న్నారు.

# భక్తి శ్రద్ధతో ఆలయాల్లో పూజలు

తెలుగువారి తొలి పండగ తొలి ఏకాదశి పండుగ



**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారము దేవరకద్ర మండలంలో అనేక దేవాలయాల్లో భక్తి సతులతో స్వామివారికి పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేతంగా ఉన్న వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు సంజీవ చారి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ వేశారు. ఏకాదశి పర్వదినాన ఆదివారం సెలవు కూడా కావడంతో భక్తులు కూడా స్వామివారిని ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నారు. తెలుగువారి తొలి పండగ తొలి ఏకాదశి అని అర్చకులు అన్నారు. రుతుపవనాల రాకతో కొత్త హంగులు ఆశలు నిండిన ఈ పవిత్ర వేళలో సాక్షాత్తు శ్రీ మహా విష్ణుమూర్తి అనుగ్రహంతో దేశంలో వరుణుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులు స్వామి వారిని వేడుకున్నారు. ప్రతి ఇంటిలో ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం వెల్లి విరియాలని అర్చకులు కోరారు. వివిధ గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో కూడా ఆషాడశుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు స్వామి వారికి పూజ చేసి ఉపవాస దీక్షలు చేపట్టారు. భక్తుల సందడితో ఆలయాలు కిటకిటలు ఆడాయి.

## జులై 9 దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లు రద్దు చేయాలని ,కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు,స్వతంత్ర సంఘాలు ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఎం పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి తెలి పారు. పెట్టుబడుదారులకు యజమానులకు అనుకూలంగా తీసుకొస్తున్న లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టిస్తున్న శ్రమజీవుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరకుశంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు జరిగే కార్మిక రైతు నిరసన ర్యాలీలలో, సభలలో సిపిఎం శ్రేణులు పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు.

## మునిస్వామి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు



**మల్దకల్ జూలై06(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బి.మునిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య,నలుగురు పిల్లలు ఉన్నారు.భార్య,పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్న బి.మునిస్వామి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (జెడ్పిహెచ్ఎస్) పాఠశాలలో పదవ తరగతి చదివిన 2007-08 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం రూ.50 వేల పై చిలుకు సేకరించి ఆర్థిక సహాయాన్ని మునిస్వామి కుటుంబానికి ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు జర్నలిస్ట్ తిరుమల్,వినోద్,వెంకటేశ్,తిమ్మప్ప,లక్ష్మణ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్యలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంటే ప్రమాదం జరగదా?

– పట్టించుకోని అధికారులు



**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ బిసి కాలనీ ఇళ్ల మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రోడ్డు పక్కకె ఉండడంవల్ల వర్షాకాలంలో ప్రమాదాలు జరిగావా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. పిల్లలకు అందే విధంగా ట్రాన్స్ఫార్మర్ అక్కడ ఉన్నదని వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉంటదని ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను వేరే స్థలంలోకి మార్చేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా కూడా తమ గోడు పట్టించుకునే వారే లేరని ప్రజలు అంటున్నారు. ఇళ్ల మధ్యలో విద్యుత్తు ట్రాన్స్ఫారం ఉండడంవల్ల వర్షాకాలంలో ఏ సమయానికి ఏ ప్రమాదం జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదని ప్రజలు అంటున్నారు. ఇళ్ల మధ్యలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్లను వేరే స్థలంలోకి మార్చేందుకు స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామనీ ప్రజల తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ప్రజా ప్రతినిధులు శ్రద్ధ తీసుకొని ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫారంను అక్కడ నుంచి తొలగించి వేరే స్థలంలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కారం చేయండి

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమిషన్ ఈ ఆర్ సి చైర్మన్ కోరిన ఎమ్మెల్యే





**దేవరకద్ర జులై 6 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గం లో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదివారము హైదరాబాదులోని హైకోర్టు మాజీ జడ్జి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఈ ఆర్ సి చైర్మన్ నాగార్జునను కోరారు. ఎమ్మెల్యే ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తన నియోజకవర్గంలో విద్యుత్ సమస్య చాలా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యేకు ఆయన హామీ ఇచ్చారు.

# పరిసరాలను శుభ్రపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత







**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 06 జూలై (ప్రజా జ్యోతి)** ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ వరకు ఎబివిపి ఆవిర్భవించి 77 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఎబివిపి అనేక కార్యక్రమాలు చేపడుతుంది అందులో భాగంగానే ఈరోజు నారాయణపేట లోని బాయ్స్ బీసీ హాస్టల్లో కార్యకర్తలు విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయడం జరిగింది ఇందులో జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అదేవిధంగా అదేవిధంగా మనం ఎక్కడున్నా చుట్టుపక్కల ప్రదేశాలను ఇలాంటి చెత్త వెయ్యకుండా కాపాడుకోవడం కూడా మన అందరి బాధ్యత పరిశుభ్రంగా ఉండడం వల్ల ఎవ్వరికి ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు అదేవిధంగా దృఢంగా ఉండవచ్చు అపరిశుభ్రంగా పరిసరాల్లో అనేక అనారోగ్యాలకు పాలవుతూ అనేక ఇబ్బందులు గురి కావడం జరుగుతుంది కాబట్టి అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రతి ఒక్కరు తమ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సతీష్ రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు వెంకటేష్ హాస్టల్ ఇంచార్జ్ ఓంకార్, ఇంతియాజ్, వంశి, మురళి, ఆదర్శ్,అనిల్, మరియు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జులై 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్ మంత్రి నివాసం నుండి ఉదయం 8:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 10:30 గంటలకు మన్ననూర్ మృగవాణీ గెస్ట్ హౌస్ కు చేరుకుంటారని, అక్కడే స్థానిక రెవిన్యూ అంశాలపై అధికారులతో చర్చిస్తారు. అనంతరం అమ్రాబాద్ పిడబ్ల్యు బీటీ రోడ్డు కు శంకుస్థాపన పనులు, గిరిజన భవనం కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన పనులను భూమి పూజ చేస్తారు. తదనంతరం చెంచు ఆదివాసిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. మంత్రి పర్యటన కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



# రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలోకి ప్రవాహంలా చేరికలు

– స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

– యువ నాయకులు ఏర్వ సాయిప్రసాద్ యాదవ్‌ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**వనపర్తి ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి):** రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలోకి ప్రవాహంలా చేరికలు ఉంటాయని కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జోస్యం చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకులు ఏర్వ సాయిప్రసాద్ యాదవ్ గులాబి కండువా కప్పుకున్నారు. వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో యువకులు చింతల హనుమాన్ దేవాలయం నుండి సాయి యాదవ్ తో కలిసి బైకు ర్యాలీతో జిల్లా పార్టీ కార్యాలయం చేరుకొని నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నారని ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రైతు భరోసా 15000, ఆసరా పింఛన్లు 4000, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు 2500, ధాన్యంపై క్వింటాలుకు బోనస్ 500ఇస్తామని ఎగ్గొటారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి ఎగ్గొట్టే పని చేస్తున్నారని, బిఆర్ఎస్ హయంలో నియోజకవర్గంలో 3250 డబల్ బెడ్ రూమ్స్ కట్టించామని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించాలని అన్నారు. సాయిప్రసాద్ తోపాటు చేరిన నాయకులు, కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు. అదే విధంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ తనను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గాన్నీ అన్ని విధాల నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని నమ్మి పార్టీలో చేరానని శక్తిమేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసపూర్ నరసింహ, సుదర్శన్ రెడ్డి, చిట్యాల రాము, ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, సయ్యద్ జమీల్, ముని కుమార్, సేనాపతి, పి సురేష్, నాగేంద్రం, సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో ఆదర్శంగా నిలిచిన ఏబీవీపీ

– వనపర్తి బీసీ హాస్టల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహణ



**వనపర్తి ప్రతినిధి, జులై 06 (ప్రజా జ్యోతి):** జాతీయ విద్యార్థి దినోత్సవం, ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి శాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ ఎఫ్ డి) విభాగం ద్వారా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్‌లో శ్రమదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాస్టల్ పరిసరాల్లో పేరుకుపోయిన మలినాలు, ప్లాస్టిక్, పొగడ లేకుండా పెరిగిన గడ్డి, ముళ్ళ మొక్కలు వంటి అపరిశుభ్రతను తొలగించారు. హాస్టల్‌కు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాస్టల్ పరిసరాల్లో పేరుకుపోయిన మలినాలు, ప్లాస్టిక్, పొగడ లేకుండా పెరిగిన గడ్డి, ముళ్ళ మొక్కలు వంటి అపరిశుభ్రతను తొలగించారు. హాస్టల్‌కు శుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో నివసించే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో శ్రమదాన కార్యక్రమం చేపట్టామన్నారు. శుభ్రత మన జీవన శైలిలో భాగం కావాలనీ యువత మారితే సమాజం మారుతుందనే సందేశం ఇవ్వాలనే లక్ష్యంతో ఏబీవీపీ పనిచేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేవా దృక్పథంతో పాల్గొనడమే కాక, హాస్టల్ సమస్యల పరిష్కారానికి తమ స్థాయిలో కృషి చేస్తామని ఏబీవీపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంటి, నితిన్, ఉమా, రామ్ చరణ్, ఆంజనేయులు, చరణ్, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి ఘన నివాళులు: మండల అధ్యక్షుడు వెంకటేష్

– బాబు జగ్గీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 06:**ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి రాజకీయ జీవితం నేటి తరాలకు ఆదర్శవంతం అఖండ భారతదేశానికి తొలిదళిత ఉపప్రధాని సంఘసంస్కర్త ప్రముఖ స్వాతంత్ర యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ని పుటాన్ దొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించినరు.ఈ కార్యక్రమంలో పుటాన్ దొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆర్ బాబు రవీంద్ర బాబు,ఇందిరమ్మ, ఇండ్ల కమిటీ సభ్యులు వడ్డే ఈదన్న.కృష్ణ గ్రామ పెద్దలు దుబన్న,దేవాన్న, పార్టీ నాయకులు రవి,వెంకటస్వామి, లింగరాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంద గిరి, రాజు,బాలస్వామి, ఆంజనేయులు,పరుష, తదితరులు పాల్గొన్నారు.



# 20వ, 6వ వార్డులలో కాంగ్రెస్ సమావేశాలు




**పరకాల, జులై 06, (ప్రజా జ్యోతి) :** ఈనెల 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొని తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో గ్రామ, పట్టణాలలోని వార్డులలో ప్రతి ఆదివారం అవార్డులను తప్పనిసరిగా వార్డు మీటింగ్‌లు నిర్వహించాలని చెప్పగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 20 వ వార్డు మెరుగు శ్రీనివాస్ అధ్యక్షతన, 6వ వార్డు పబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి వార్డు మీటింగులు ఏర్పాటు

**ముఖ్యఅతిథిగా సోదా రామకృష్ణ**

చేయగా 20వ వార్డు, 6వ వార్డ్ లకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వార్డుల్లోని అందరిని కలుపుకొని పోయి వార్డు సమస్యలు తీర్చుకోవాలని అలాగే సామాజిక న్యాయాన్ని జనంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు భాగస్వాములై కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, వార్డు సమన్వయ కమిటీ సభ్యులు పబ్బ శ్రీనివాస్, పల్లె బోయిన నరేష్, సాదు రఘువీరు, బొచ్చు శ్రీను, బొచ్చు సాల్మన్, సునీల్, సాదు సుచిత్ర, అమరగంటి పద్మ, గండి శ్రీధర్, గువ్వ సదానందం, పైరవైన నాగరాజ్, తుమ్మల రవి, తుమ్మల కుమారస్వామి, గువ్వ జగదీష్, గువ్వ తిరుపతి, లక్క వీరన్న, అయ్యప్ప, చిరంజీవి, రాజు, శివరాజు, తిరుపతి, రఘు, కన్నయ్య, శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ గ్రూప్ సైనిక క్యాంపుకు లాల్ బహదూర్ కళాశాల స్టూడెంట్స్ ఎంపిక

**వరంగల్, జులై 06 (ప్రజాజ్యోతి) :** ఇంటర్ గ్రూప్ సైనిక క్యాంపుకు లాల్ బహదూర్ కళాశాల నుండి ఇద్దరు స్టూడెంట్స్ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. స్థానిక లాల్ బహదూర్ కళాశాలలో ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా కు ఇంటర్ గ్రూప్ తల సైనిక క్యాంపుకు ఇద్దరు క్యాడెట్స్ ఎంపికై ఆదివారం వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శివాని ఆర్ ఏ, శివరాత్రి మనుష పది రోజులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎన్సిసి డైరెక్టరేట్ స్థాయిలో జరిగే క్యాంపులో ఫైరింగ్ లో సెలెక్ట్ అయితే జాతీయ స్థాయికి వెళ్తారని ఎంతో క్రమశిక్షణతో గత వరంగల్, ఖమ్మం జిల్లాలోని నాలుగు క్యాంపులో ప్రతిభా ఆధారంగా వీరు ఎంపిక అయ్యారని



తల సైనిక క్యాంపులో ప్రతిభ కనబరిస్తే జాతీయ స్థాయిలో ఎంపిక అవుతారని మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కఠోరమైన ఈ క్యాంపు ప్రతిభ ఆధారంగా మాత్రమే తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కఠోరమైన శిక్షణ పద్ధతుల ద్వారా టి ఎస్ సి కి సెలెక్ట్ అయినందుకు ఈ అవకాశం కల్పించిన 10 వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై కి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7 నుండి 16 వరకు ఈ క్యాంపు కొనసాగుతుందని మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎన్.వినయ్ కుమార్, ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ హైదరాబాద్ మరియు ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ మెంబర్స్ వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, క్యాడేట్స్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



- అంబటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడుగా తాళ్లపల్లి రాజశేఖర్
- రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షుడుగా గురజాల బాలకృష్ణ
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 6 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని అంబటి పెల్లి రాపల్లి కోట గ్రామాలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. అంబటిపల్లి గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడుగా రాసపల్లి వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడుగా తాళ్లపల్లి చంద్రశేఖర,అదే విధంగా రాపల్లికోట గ్రామ శాఖ అధ్యక్షుడుగా గురిజాల బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగ జరుపుకోవాలని సామాజిక న్యాయం ద్వారా ఎస్సీ లోని 59 కులాలు వర్గీకరణ ద్వారా లబ్ధి పొందుతున్నాయని సామాజిక న్యాయం సాధించుకున్న తరుణంలో ఊరు ఊర జెండా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ, సీనియర్ నాయకులు పత్తి మల్లేష్, గురజాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

- తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** తొలి ఏకాదశి పండగను పురస్కరించుకుని ఆదివారం ములుగు గట్టమ్మ దేవాలయంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నక్క రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రిజర్వేషన్‌లు కుల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక వెనుకబాటును చూసి రిజర్వేషన్లు కల్పించాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని,పెద్దఎత్తున బిసిలను, వెనుకబడిన వర్గాలను గెలిపించడం కోసం యువత మేల్కోవాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలు చైతన్య వంతులై స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులను గెలిపించుకోవాలని కోరారు. ఆయనవెంట అట్ల రాజు, తిరుపతి, రెడ్డి రఘు ముదిరాజ్, మర్రి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలు



**చిట్యాల(ప్రజాజ్యోతి) జులై 6, :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం దేశం కోసం పరితపించేదని దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి ముందుకు నడవాలి అనే ఆలోచన, జనసంఘ్ స్థాపించి భారతీయ జనతా పార్టీ గా అవతరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనలకు తగ్గట్టుగా 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి గొప్ప మహానీయుడని దేశంలో ఒకే ప్రధాని ఉండాలని దేశభక్తుడని ఒక రాజకీయ రాజనీతిజ్ఞుడుగా ఒక విద్యావేత్తగా అనేక సంఘసంస్కరణలో పాల్గొని దేశం ఒక ముఖ చిత్రాన్ని మార్చేయాలని కలలుగన్న మహనీయుడని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ సాదా సదానందం రమేష్ రాయని శ్రీనివాస్ అనుపమహేష్ గుర్రపు రవి వెంకటేశ్వర్లు కలచర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్

అమ్మాపురం గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం



**తొర్రూరు, జులై 6 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ బందారపు రాములు గౌడ్ పోలీస్ జోనల్ మీట్ లో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆదివారం అమ్మాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో కానిస్టేబుల్ రాములు దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి కష్టపడి పోలీసు ఉద్యోగం సాధించి ఇప్పుడు గోల్డ్ మెడల్ సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు రానున్న రోజుల్లో మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో అమ్మాపురం గౌడ సంఘం సర్పంచ్ మార్క శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ్ గట్టు నవీన్ కుమార్ గౌడ్, సరకోళ్ల గౌడ్ మార్క ప్రకాష్ గౌడ్ మరియు గౌడ కులస్తులు మార్క మురళి గౌడ్, గట్టు రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూరు, జులై 6 ( ప్రజా జ్యోతి ) :** గ్రామీణ ప్రాంతాల చిన్నారులను అందించే మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె. రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఎదురుగా పిల్లల వైద్యులు డాక్టర్ రమణారెడ్డి కోమటిరెడ్డి, డాక్టర్ హరిత రెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చక్ర పిల్లల హాస్పిటల్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని చిన్నపిల్లల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ సురేష్ నాయక్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డి,పాకాల వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యఫౌండేషన్ ద్వారా నిరుపేద బిటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత



**హసన్ పర్తి, జులై-06(ప్రజాజ్యోతి) :** విద్యఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ యూనివర్సిటీ, అనంతసాగర్ లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వరంగల్ కు చెందిన నిరుపేద విద్యార్థిని కొంగల హాసిని కి కళాశాల ఫీజు నిమిత్తం అమెరికాలో ఉంటున్న కొండపల్లి దీప్తి ఆర్థిక సహకారంతో రూ.1,07,000/- (లక్షా ఏడు వేల రూపాయలు)ల చెక్‌ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, ఒయాసిస్ ఆశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు ప్రకాష్‌లు అందించారు. వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాధాశ్రమంలో జరిగిన సమావేశంలో బిల్ల మహేందర్ మాట్లాడుతూ పౌండేషన్ విన్నపం మేరకు హాసిని ని దత్తత తీసుకొని ప్రతి సంవత్సరం ఫీజు చెల్లిస్తూ విద్యాభివృద్ధి కోసం పాటుపడడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా బాలికల సాధికారతకోసం నిరంతరం కృషి చేస్తున్న దీప్తి కి ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి, సభ్యులు వెల్దండి లీల, టి.నర్సింగరావు, వైద్యుల వాణిరాణి, కడుదుల సోమన్న, ఉదయ్, కార్తీకరాజు, కాంచనపల్లి అనిత, మహ్మద్ రఫీ, కొక్కుల కృష్ణ పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే శ్రీ పశుపతి నాథ్ స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు

- తొలి ఏకాదశి సందర్భంగా అభిషేకాలు
- ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి జూలై 6 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం (శివాలయంలో) ఆదివారం రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజలలో గణపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామి కి పంచామృత అభిషేక, బిల్వార్చన, అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవత్సరముల మొదటి పండగగా తొలి ఏకాదశి గుర్తింపుగా ఉన్నదని ఏకాదశి ఉపవాసములు చేసి శివ, వైష్ణవ ఆలయాలలో దర్శనాలు చేసుకొని స్వామివార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఈ సందర్భంగా తెలియజేశారు, తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి సభ్యులు రాయబారపు అనంతరాములు, విజయశ్రీ, అంబాల ప్రవీణ్, ఉడుత ప్రసాద్,మమత భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**హసన్ పర్తి, జులై-06(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన బండి సదానందం కడుపు నొప్పి భరించలేక మండలంలోని ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని పెరవల్లి వెంచర్ లో ఊడుగు చెట్టుకు డిష్ వైరుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రైస్ మిల్లులో డ్రైవర్ గా పనిచేస్తుండేవాడు. మృతుడు గత కొద్దికాలంగా అనారోగ్యం,ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని కుమారుడు వేణుప్రసాద్ హసన్ పర్తి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.మృతునికి భార్య, ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి చేరాలు తెలిపారు.

## నేడు శ్రీవాణి సంతాప సభ..



**పరకాల, జులై 06, (ప్రజా జ్యోతి):** పరకాల మండలంలోని మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏకు శ్రీవాణి ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందగా సోమవారం పరకాలలో ఏకు శ్రీవాణి సంతాప సభ స్వర్ణ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి విచ్చేయుచున్నారు.కావున పరకాల మున్సిపాలిటీ పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర మండలాల బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,కో ఆప్షన్లు, సొసైటీ, చైర్మన్లు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

## ఐఐఐటి బాసరకు ఎంపికైన రాయపర్తి జెడ్పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థిని మర్రి రక్షిత

ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి



**రాయపర్తి జులై 6 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మర్రి రక్షిత ట్రిపుల్ ఐటి కి ఎంపికైనట్లు జెడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయపర్తి మండల కేంద్రం నకు చెందిన మర్రి రక్షిత తండ్రి కుమారస్వామి పదవ తరగతిలో జిల్లాస్థాయిలో 600 మార్కులకు గాను 562 సాధించి జిల్లా టాపర్గా నిలిచిందన్నారు. మర్రి రక్షితకు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు అభినందించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు

- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ - ఆశయ సాధనకు కృషి చేయాలి
- దళిత రత్న ఐత మల్లేష్ - సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



**రాయపర్తి, జూలై 6, ప్రజా జ్యోతి :** భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల దగ్గర అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్విత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న భారతదేశ మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధ్యక్షులు దళితరత్న అయిత మల్లేష్, ప్రధాన కార్యదర్శి గారే శ్రీనివాస్ స్థానిక ప్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ లు, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆలు పెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐత సంపత్ సోడపు శ్రీనివాస్, మైస మహేందర్, కిరణ్ సామెల్, రాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన బోసు శివాంజలి



**స్టేషన్ ఘనపూర్, జూలై 06 (ప్రజాజ్యోతి) :** బోసు సాంబశివరాజు - విజయ దంపతుల కూతురు బోసు శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యినది. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శివాంజలి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంది. పేద కుటుంబంలో జన్మించిన శివాంజలి తండ్రి సాంబశివరాజు కు రెండవ కూతురు. పెద్ద కూతురు డిగ్రీ మొదటి సంవత్సరం, మూడవ కూతురు 9 వ తరగతి చదువుతున్నారు. వీరంతా ప్రభుత్వ పాఠశాలలో నే చదువు సాగించారు. ఇటీవల నిర్వహించిన పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శివాంజలి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, బంధువులు శివాంజలిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికకావడం పట్ల హెచ్ ఎం సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సీటు సాధించడంలో సహకరించిన అమ్మానాన్న, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మిసరగుండ్ల సంపత్, తరగతి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గొప్ప సంఘసంస్కర్త, సమతావాది బాబు జగ్జీవన్ రామ్

**బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు**

తుంగతుర్తి, జులై 6,(ప్రజా జ్యోతి): డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతావాది గా, తన పాలనా దక్షత తో దేశానికి విశేష సేవలందించారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల



కేంద్రంలోని ఆయన విగ్రహానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అంతేకాదు భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగ్జీవన్ రామ్ అందించిన సహకారం అనితర సాధ్యమైందని గుర్తు చేశారు.జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఎన్నో ఉద్యమాలు నడిపిన ఆ మమహనీయుడి స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, గొపగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేష్,బొజ్జ సాయికిరణ్,మల్లికార్జున్, పోలేపాక రాజేష్, గోపగాని వెంకన్న, మల్లెపాక ప్రదీప్, కడియం గోపి, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త సమతావాది, బాబు జగ్జీవన్ రామ్

**బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు**

తుంగతుర్తి, జులై 6,(ప్రజా జ్యోతి): డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతావాది గా, తన పాలనా దక్షత తో దేశానికి విశేష సేవలందించారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా



మాట్లాడుతూ..బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అంతేకాదు భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగ్జీవన్ రామ్ అందించిన సహకారం అనితర సాధ్యమైందని గుర్తు చేశారు.జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఎన్నో ఉద్యమాలు నడిపిన ఆ మమహనీయుడి స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, గొపగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేష్,బొజ్జ సాయికిరణ్,మల్లికార్జున్, పోలేపాక రాజేష్, గోపగాని వెంకన్న, మల్లెపాక ప్రదీప్, కడియం గోపి, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా..!

**ఆప్పుడి కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి దోస్తులు**

తుంగతుర్తి, జులై 6,(ప్రజా జ్యోతి): చిన్ననాటి స్నేహితులు జీవితాంతం గుర్తుంటారు. స్నేహం అంటే కేవలం స్కూలు, కాలేజీ దాటే వరకే కాదు.. మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడుంటుందని చాటి చెప్పారు చిన్ననాటి దోస్తులు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన చిటిపాక శ్రీధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.2000- 2001లో పదో తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు స్నేహం అంటే కేవలం స్కూలు, కాలేజీ దాటే వరకే కాదు మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడుంటుందని చాటి చెప్పారు స్నేహితులు.తమ స్నేహితుని కుటుంబానికి మేమున్నామనే భరోసా కల్పించాలనుకున్నారు. అంతా కలిసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు.కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న సహ విద్యార్థులు మృతుడి కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.11000 వేల నగదును సేకరించి ఆదివారం శ్రీధర్ సతీమణి కి అందజేసి స్నేహం గొప్పతనాన్ని చాటి చెప్పారు. సహాయం అందించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ గుండగాని ఎల్లయ్య, మాదరబోయిన, రవి, గుండగాని ప్రభాకర్,కొండగడుపుల రవి, తప్పట్ల శ్రీనివాస్, మహేష్, నిర్మల, సంతోష్, సుధాకర్, స్వరూప, తునికి నగేష్, పూలమ్మ, సుజాత, రజిత తదితరులు ఉన్నారు.



# మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సార్వత్రిక సమ్మె

## సమ్మె ను జయప్రదం చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు

మునగాల జులై 06 (ప్రజా జ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరంకుషత్వంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ



జాతీయస్థాయిలో జులై 9న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మునగాల అఖిలపక్ష రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాల ఐక్యవేదిక అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో సిపిఎం పార్టీ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష రాజకీయ పార్టీలు మరియు ప్రజాసంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రిశ్రీరాములు, మాట్లాడుతూ వందేళ్ల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు మేలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు.కార్మిక వర్గానికి నష్టదాయకమైనటువంటి కార్మికుల శ్రమ శక్తిని కారుచౌకగా పెట్టుబడిదారులకు దోచిపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను అలాగే కార్పొరేట్ అనుకూల,మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని తెలిపారు.జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండల వ్యాప్తంగాకార్మిక వర్గం, మరియు అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనివారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులుమార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఐఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చరకూరి స్వరాజ్యం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే సైదా, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జానయ్య,రామకృష్ణారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, వెంకటేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము ఈదరావు, చింతకాయల నాగరాజు, ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాగార్జున చారి, ఏఐటీయూసీ ఎలక్ట్రిసిటీ యూనియన్ మహేష్, కరుణాకర్, హమాలి వర్కర్స్ యూనియన్ అనంతు మైసయ్య గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అల్లినాగరాజు, ఆర్ఎంపీ డాక్టర్స్ యూనియన్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**ఎస్సై అనిల్ రెడ్డి**

కోదాడ రూరల్ జులై 06 (ప్రజా జ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ మండల ఎస్సై అనిల్ రెడ్డి




సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ,విద్యార్థి దశలోనే చైతన్య వంతులై ఉండాలని సూచించారు.సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని,సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఓటిపి,ఏటీఎం కార్డ్ వివరాలు మరియు పిన్ నెంబర్ ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల జులై 06 (ప్రజా జ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ,విద్యార్థి దశలోనే



చైతన్య వంతులై ఉండాలని సూచించారు.సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని,సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు.అలాగే సైబర్ నేరాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఓటిపి,ఏటీఎం కార్డ్ వివరాలు మరియు పిన్ నెంబర్ ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు.

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**నడిగూడెం, జులై 6, ప్రజా జ్యోతి:** నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రామ పురం ఫీడర్ పరిధిలో గల 11 కె.వి లైన్ నందు మరమ్మతులు చేపడుతున్న కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు రామా పురం ఏక్లాస్ ఖాన్ పేట, తండా, తెల్లబెల్లి గ్రామలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్



అధికారి కె సైదయ్య ఆదివారం తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

# తుంగతుర్తి ఆర్యవైశ్య, వాసవి క్లబ్ మండల కమిటీ ఎన్నిక

తుంగతుర్తి, జులై 6,(ప్రజా జ్యోతి: తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్, కోశాధికారిగా మాశెట్టి వెంకన్న, వాసవి క్లబ్ అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బండారు శేషు, కోశాధికారిగా తల్లాడ శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆర్యవైశ్య పూర్వ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో ఆర్యవైశ్య మరియు వాసవి క్లబ్ నూతన కమిటీలను ఏకీగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీతయ్య, ఓరుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యులు సమాజ సేవలో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు రానున్న రోజుల్లో రాజకీయ పదవుల పోటీల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ.. మండల ఆర్యవైశ్యుల సమగ్ర అభివృద్ధికి మా సాయ శక్తులకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ ,గుమ్మడవెల్లి సోమన్న, తల్లాడ కేదారి, ఈగ లక్ష్మయ్య పోలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, గోపారపు సత్యనారాయణ బుద్ధ వీరన్న, ఈగ మల్లయ్య ,ఈగ శ్రీను కృష్ణమూర్తి తాప్సి ఆనంద్, ,తల్లాడ నారాయణ, తల్లాడ శ్రీను బండారు సోమన్న తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా రోడ్డును వదిలేసిన కాంట్రాక్టర్

మునగాల జులై 06 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రం నుండి గణపవరం వరకు సుమారు ఐదు



కిలోమీటర్ల మేర 10 కోట్ల రూపాయలతో మొదలుపెట్టిన రోడ్డు మధ్యలోనే ఆపివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గణపవరం గ్రామం దగ్గర బ్రిడ్జికి ఇరువైపులా కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేయడంతో అటువైపుగా వెళ్లే బాటసారులు కంకర రోడ్డు పై నుండి వెళ్లడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ దగ్గర వదిలేయడంతో వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి చెరువు మాదిరి మారడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆ నీటిలో నుండి పాఠశాలకు పోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డును పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

**కంకర పై నుండి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంది: నందిగామ సైదులు**



బ్రిడ్జ్ కి ఇరువైపులా కంకర పోసి వదిలేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి రోడ్డుని కంప్లీట్ చేయాలి.

**నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు : డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్**



మునగాల మండల కేంద్రం నుండి ప్రారంభించిన రోడ్డు ఇప్పటివరకు పూర్తి చేయకుండా మభ్యపెడుతున్న కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకొని అధికారులు. వెంటనే స్పందించి రోడ్డును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

**త్వరలోనే పూర్తి చేస్తాం: ఆర్ అండ్ బి ఏ ఈ సత్యనారాయణ**



అసంపూర్తిగా ఉన్న రోడ్డును త్వరలోనే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం, ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరలోనే పనులు పూర్తి చేసేలా చూస్తాం.

# పెంపుడు జంతువులకు తప్పకుండా టీకాలు వేయించాలి

## వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్

తుంగతుర్తి, జులై 6, (ప్రజా జ్యోతి): పెంపుడు జంతువులైనటువంటి శునకాలకు తప్పనిసరిగా యాంటీ రైబిస్ టీకాలను వేయించాలని తుంగతుర్తి వెటర్నరీ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రవి





ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ జూనాసిస్ డే సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిలో 26 పెంపుడు కుక్కలకు యాంటీ రైబిస్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, గోపాలమిత్ర శ్రీనివాసరెడ్డి, విజయ్, బుచ్చిబాబు పెంపుడు తన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# గూగులోతు పూల్‌సింగ్‌కు డాక్టరేట్ ప్రదానం

తుంగతుర్తి, జులై 6,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని రామన్నగూడెం తండాకు చెందిన గుగులోతు పూల్ సింగ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.కె. ప్రభాకర్ పర్యవేక్షణలో పిహెచ్.డి. పూర్తి చేశారు. వీరు చేసిన పరిశోధనకు గాను బెంగళూరు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా రామన్నగూడెం తండా వాసులు, కుటుంబ సభ్యులు మిత్రులు , పిహెచ్.డి. పట్టాను అందుకోవడం పట్ల





సంతోషం వ్యక్తం చేశారు. డా. పూల్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో గిరిజనులకు సంబంధించిన చరిత్ర, ఆచారాలు, సంప్రదాయాలపై మరిన్ని పరిశోధనలు జరగాలని అందుకు విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. పట్టభద్రుడైన డా. గుగులోతు పూల్‌సింగ్‌ను బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య కె. ఆశాజ్యోతి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. కె. ప్రభాకర్ అధ్యాపక బృందం, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.


## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్,జులై6(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్ఐగా భాద్యతలు స్వీకరించిన భార్గవ్ గౌడ్ ను ఆదివారం పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎస్సై కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దివిటి కిష్టయ్య, సంజీవులు, ఇమామ్ సాబ్, శివకుమార్, బాల్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్,సురేందర్ గౌడ్, జీవరత్నం, ప్రభు గౌడ్, గులాం హుస్సేన్, ఫారుక్ సాబ్, లక్ష్మా గౌడ్, బన్సీ, యాదగిరి, అనంతరాజు, పండరి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

– కామారెడ్డి ఎమ్మెల్యే రజక సంఘ ప్రతినిధుల వినతి



**రాజంపేట జూలై 6 (ప్రజా జ్యోతి)** రజక సంఘానికి భవనం లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రజక సంఘ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా వారు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షులు బద్రి స్వామి, ఉపాధ్యక్షులు గడ్డమీది యాదయ్య, సలహాదారు చల్లగారిగ నారాయణ, కోశాధికారి తలమడ్ల భూమయ్య, బక్కోల ప్రసాదం, గడ్డమీది మహేందర్, తలమడ్ల అంజవ్వ, తలమడ్ల కిష్టవ, గడ్డమీది లావణ్య, గడ్డమీది భాగ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రజక సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. సంఘ భవనం కోసం అవసరమైన సహకారం అందిస్తాను అని హామీ ఇచ్చారు.

## కలెక్టర్‌ను కలవనున్న సిసిఆర్ సభ్యులు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 6** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిసిఆర్ సభ్యులు సోమవారం రోజున కలెక్టర్ని కలవనున్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని నాగులుగా గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ సమాచార హక్కు చట్టంలో భాగంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న లోటుపాట్లను సాక్ష్యధారాలతో సహా కలెక్టర్ కి జిల్లా పంచాయితీ అధికారికి ఇచ్చి దాదాపు ఆరు నెలలు కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇట్టి విషయంలో ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేయడం పలు అంశాల పైన చర్చించడానికి కలెక్టర్ని జిల్లా పంచాయతీ అధికారి ని జిల్లా ఆడిట్ అధికారిని కలవడానికి కామారెడ్డి జిల్లా సిసిఆర్ బృందం సిద్ధమైంది. నాగుల్ గావ్ గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 55 లక్షల రూపాయలు లోటుపాట్లు ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిసెంబర్ నెలలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఇట్టి విచారణలో ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం జరుగుతుందని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ నార్త్ జోన్ ఇన్చార్జ్ కరీముద్దీన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ని కలిసి ఇట్టి విషయంలో త్వరగా విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కొరతాం అన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం..!

– మంథని సామ్యేల్ మాదిగ



**రామారెడ్డి జూలై 06(ప్రజా జ్యోతి)** భారత మాజీ ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రంలో విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. దళిత పీడిత వర్గాల ప్రియతమ నాయకులు భారత మాజీ ఉప ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం మని పిలుపునిచ్చారు. భారత దేశం లో డా, బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లను కల్పిస్తే బాబు జగ్జీవన్ రామ్ తన జీవిత కాలమంతా రిజర్వేషన్ల పరిరక్షణకు పూనుకున్నారని, బోదించు సమీకరించు పోరాడతామని అంబేద్కర్ పిలుపు నిస్తే హక్కులకోసం బిచ్చ మెత్తకుండా పోరాడి మాత్రమే సాధించుకోవాలని చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇనుగుర్తిరాజనర్సు,కొత్తోల్ల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మా గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు సాయిలు, కాస్తారి శైలేష్ మాదిగ, చింతకుంట సాయి వరుణ్ ఇనుగుర్తి శ్రీనివాస్, పద్మ, నారాయణ, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

– మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు





**ఎల్లారెడ్డి జూలై -6( ప్రజా జ్యోతి )** కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు పెద్దోళ్ల నర్సింలు నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇంటిని అధికారులు కూల్చివేయడంతో పరిశీలించి నర్సింలుకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇల్లుకు సంబంధించిన అన్ని పత్రాలు సరిగా ఉన్నప్పటికీ వాటిని అధికారులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధీనంలో ఉంచుకొని పెద్దోళ్ల నర్సింలు నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇంటిని కక్షపూరితంగానే ఇల్లును కూల్చి చేయడం సరికాదన్నారు. ఇంటికి సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు అధికారులే ఇచ్చినప్పటికీ కూడా అధికారులు స్లాబ్ ను కూల్చివేయడం బాధాకరమని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు జరపాటి నాయకుల వల్ల నష్టం జరగకుండా భారతీయ జనతా పార్టీ నాయకులు అండగా ఉంటారని కార్యకర్తలకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. అనంతరం మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆర్థిక సాయం చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణా లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ మర్రి బాలకిషన్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, జిల్లా నాయకులు రవీందర్ రావు, లింగారావు, వివిధ మండలాల అధ్యక్షులు, ఎల్లారెడ్డి మండల పార్టీ కార్యకర్తలు బిజెపి యువ నాయకులు వెళ్లి తనకు సంఘీభావం తెలిపారు.

# నవ చరిత్రను సృష్టించనున్న దళపతి విజయ్

– జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**రామారెడ్డి జూలై 06 (ప్రజా జ్యోతి)**తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ తమిళ నటుడు 'దళపతి' విజయ్'తమిళ నాడు విజయ పక్షం' అనే అర్థంలో 'తమిళగ వెట్రి కళగం' (టి.వి.కె) పేరుతో నూతన రాజకీయ పార్టీని స్థాపించి సరికొత్త సంచలనాన్ని సృష్టించి ఇటీవల ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించబడడం శుభపరిణామం. 'అవినీతిని అంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా తాను పార్టీని స్థాపించానని, ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని అంతిమంగా ప్రజానీకం అభ్యున్నతి కోసమే తన పోరాటం ఉంటుంది' అని ఆయన స్పష్టం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కాలగమనంలో ఎం.జి. రామచంద్రన్, జయలలిత, శివాజీ గణేశన్, విజయకాంత్ మరియు కమల్ హాసన్ మొదలైన నటులు తమిళనాడు రాజకీయాలలో ప్రముఖ పాత్రని పోషించారు. నేడు అదే సినిమా రంగంలో రజనీకాంత్ తర్వాత అత్యంత ప్రేక్షకారాధన ఉన్న దళపతి విజయ్ ప్రజా సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ రాజకీయాలే లక్ష్యంగా ఉద్యుక్తులు కావడం నిజంగా హర్షణీయం.

**దళపతి విజయ్ నేతృత్వంలో...!**

'విజయ్ మక్కల్ ఇయక్కం' అనే సంస్థ అనేక సంవత్సరాలుగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్ననూ లాభాపేక్ష లేని ఆ సంస్థ ద్వారా సువిశాల రాజకీయ మార్పులు సాధ్యం కాని తరుణంలో 'రాజకీయ అధికారం సాధనే లక్ష్యం'గా తమిళగ వెట్రి కళగం పార్టీ ఆవిర్భవించడం శుభ పరిణామం. గతంలో కేవలం పార్టీ పేరుని ఆయన ప్రకటించగానే ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం తద్వారా ప్రజలకు ఆయనపై ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. 2024 ఫిబ్రవరిలో టి.వి.కె పార్టీ ఆవిర్భవించినవా అప్పటి లోక్ సభ ఎన్నికల్లో పోటీకి ఆ పార్టీ దూరంగా ఉన్న విషయం అందరికి విదితమే. 2026 లో జరగబోయే తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందుకు పయనించే విధంగా నిర్దిష్ట విధివిధానాలను అనుసరించనుండడాన్ని విజయ్ వ్యూహాత్మక దూరదృష్టికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.

**తమ పార్టీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు..!**

పెట్టుకోబోమని గతంలోనే స్పష్టం చేసిన విజయ్ దానికే కట్టుబడి ఆ దిశగానే ముందుకు సాగుతుండటం గమనార్హం. 'బి.జె.పి పార్టీతో చేతులు కలపడానికి మా పార్టీ డి.ఎం.కె మరియు త్నా డి.ఎం.కె పార్టీల మాదిరిగా ఎంతమాత్రం కానేకాదు. బి.జె.పి విభజన రాజకీయాలు చేస్తుంది. బి.జె.పి విషపూరిత రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. కేంద్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాల మూలంగా తమిళనాడులో అధికారంలోకి రాలేదు. అలాగే తమిళనాడులో అరాచక పాలన సాగిస్తున్న డి.ఎం.కె కూటమితో ఎట్టి పరిస్థితులలోనూ చేతులు కలపబోము. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి మరియు డి.ఎం.కె పార్టీలతో మాకు ఎలాంటి పొత్తు ఉండబోదు. ఆ రెండు పార్టీలు మాకు ప్రధాన సైద్ధాంతిక శత్రువులు' అని విజయ్ వ్యాఖ్యానించడాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా గమనించవచ్చు.

**రాజకీయం అనేది ఒక వృత్తి కాదు...!**

ఒక 'పవిత్రమైన ప్రజా సేవ' అని స్పష్టంగా చెప్పవచ్చు. పరిపాలన యంత్రాంగం క్షీణించి అవినీతి, పాలనాపరమైన అవకతవకలతో కూడిన కలుషితమైన రాజకీయాలు ప్రజలను కుల, మతాల ప్రాతిపదికన విభజించే విభజన సంస్కృతి పాదుకొని ఉన్న నేటి స్వార్థపర రాజకీయాలను దళపతి విజయ్ తీవ్రంగా నిరసించడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. ఈ రకంగా సమైక్యతను విధ్వంసం చేస్తూ విభజన రాజకీయాలు ఆధిపత్యాన్ని చెలాయించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించడాన్ని బాహాటంగానే గమనించవచ్చు.'నిస్వార్థ, పారదర్శక, దూరదృష్టి గల, అవినీతి రహిత, కుల, మత విభేదాలు లేని సమర్థ పాలన యంత్రాంగానికి మార్గం సుగమం చేసే రాజకీయ ఉద్యమం కోసం తమిళులు ఆకాంక్షిస్తున్నారు. తమిళనాడు ప్రజలు మార్పును ప్రజలు ఆకాంక్షిస్తున్న రాజకీయ మార్పునకు మార్గాన్ని సుగమం చేయడం మా లక్షం' అని దళపతి విజయ్ పేర్కొనడం విశిష్ట ప్రాధాన్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుంది. ప్రజా ఉద్యమం మాత్రమే రాజకీయ మార్పు తేగలదని, అది తమిళ నాడు హక్కులను కాపాడగలదని ఆయన స్పష్టం చేయడం గమనార్హం. 'చాలా మంది రాజకీయ నేతలు ఆయా పదవులలో ఉండి సినిమాలలో మాదిరిగా నటించారు తప్ప ప్రజల సంక్షేమం కోసం పెద్దగా పని చేసినది ఏమి లేదు. రాజకీయాలు అంటే సినిమాలు కాదు. ప్రజల జీవితాలతో నడిచే బాధ్యతాయుతమైన ప్రయాణం. నాకు రాజకీయ అనుభవం లేకపోయిననూ భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు' అని ఆయన పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏది ఏమైననూ 'దళపతి విజయ్ మిగతా సినీ నటులకు భిన్నంగా తాను నిర్దేశించుకున్న విధివిధానాలను ఆచరణ రూపంలో ముందుకు తీసుకువెళ్లి తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో నవచరిత్రను సృష్టించనున్నాడు' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**రామారెడ్డి జూలై 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రోటరీ పార్క్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ రావు ముఖ్య సలహాదారులు పడిగేల రాజేశ్వరరావు వజీర్ శివాజీ రావు వెంకన్న లు కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అసిస్టెంట్ గవర్నర్ జయపాల్ రెడ్డి అధ్యక్షులు శంకర్ కార్యదర్శి కృష్ణ హరి కోశాధికారి వెంకట రమణ మాజీ అధ్యక్షుడు రాజనర్సింహారెడ్డిలను ఒకొకరిని శాలువాతో సన్మానించారు.

## పోలీసులు వాహనాల తనిఖీ







**కామారెడ్డి (ఫోటోగ్రాఫర్) ప్రజా జ్యోతి జూలై 6.** కామారెడ్డి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఏఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో పట్టణ ఇనస్పెక్టర్ నరహరి మరియు సిబ్బంది. పట్టణంలోని నిజాం సాగర్ చౌరస్తా, పోలీసు స్టేషన్ ముందు మరియు రైల్వే స్టేషన్ ఏరియా లలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్ వాహనాలను , మద్యం సేవించి వాహనాలను నడిపిస్తున్న వారి మీద పది డి.డి కేసులు, లక్ష ముప్పై వేలు ఫైన్ వేశారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతన్నకు శాపం



**రామారెడ్డి జూలై 6 (ప్రజా జ్యోతి)** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యుత్ అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల రైతులు అన్నమో రామచంద్ర అంటున్నారని బిఆర్ఎస్ నాయకుల ఆరోపించారు. రామారెడ్డి గ్రామంలో ఎస్ ఎస్ 25 ఎస్ఎస్ 16, ఎస్ఎస్18, ఎస్ఎస్ 9, ఎస్ ఎస్ 4 5 ఎస్ ఎస్ 6, వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ వైర్ లూజుగా ఉన్నాయని దీనివల్ల తరచుగా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఈ విషయం పై మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి స్వయంగా విద్యుత్తు డిఈ ని కలిసి సమస్య వివరిస్తే పది రోజులుగా కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయకపోగా వెంటనే చేయాలని డిఈ ఆదేశాలతో ట్రాన్స్ఫార్మర్ చేశారు. అలాగే అవసరమైన రెండు స్తంభాలను కూడా ఇవ్వాలని ఆదేశించారు. అయినప్పటికీ ట్రాన్స్కో ఏయి సిబ్బంది పట్టించుకోవడంలేదని రైతులు బారాసా నాయకులకు తెలిపారు. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన విద్యుత్తు ఏఈ అక్కడ సరిగా పనిచేయక పనిష్మెంట్ మీద రామారెడ్డికి పంపినప్పటికి వారి పనితీరులో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని ఈ సమావేశంలో కాలభైరవ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా, మండల యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, లింబాద్రి నాయక్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్డులో వాహనదారులకు ఇబ్బందులు





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి జులై 6** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి రైల్వే గేట్ కలెక్టరేట్ ఎస్పీ ఆఫీస్ వెళ్లేదారిలో గత రెండు రోజులుగా పడ్డ వర్షానికి. వర్షం వెలిసిన కానీ. రోడ్డు మధ్యలో నీరు నిలిచిపోవడం వల్ల. రోడ్డు ప్రమాద స్థితిలో మారింది. మొత్తం నీరుతో నిండిన. రోడ్డులో ఎక్కడ గుంతలు ఉన్నాయో ఏక్కడ రోడ్డు ఉందో అర్థం కాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలా రోజులుగా ప్రభుత్వానికి. ప్రజా ప్రతినిధులకు కాలనీవాసులు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకునే నాథుడు లేడని. కొద్ది రోజుల క్రితం అశోక్ నగర్ కాలనీవాసులు అడిషనల్ కలెక్టర్కు కూడా విన్నపం పెట్టుకున్నామని అయినా కానీ ఎవరు స్పందించడం లేదని. ఓట్లు అడిగినంత శ్రద్ధ రోడ్డు మరమ్మత్తు చేయడంలో చూపీయడం లేదని. చాలామంది గుంతలో పడిపోతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు. రోడ్డు బాగు చేయవలసిందిగా. అదే కాలనీలో ఉంటున్న. డాక్టర్ తాహెర్ . ఇస్త్రి షాప్ యజమాని. గోపి. కాలనీవాసులు. విన్నపం చేసుకుంటున్నారు.

## మాజీ కౌన్సిలర్‌కు ఘనంగా సన్మానం

– మాజీ కౌన్సిలర్‌ని తెలంగాణ టైగర్స్ యువజన సంఘం ఘన సన్మానం

– మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జులై 6.** కామారెడ్డి మున్సిపల్ అరవ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ ని ఆదివారం సరంపల్లి లో వారి నివాసంలో తెలంగాణ టైగర్స్ యువజన సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఐదు సంవత్సరాలు రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ అనే భేదం లేకుండా ఎవరు వచ్చినా ప్రతి ఒక్క వారికి తేడా లేకుండా పని చేసి పెట్టినాడు. ప్రజలతో మంచిగా అందరితో కలిసి మెలిసి ఉండి వార్డులకు ఏ ప్రాబ్లం వచ్చిన అందర్నీ పిలుచుకొని అందరితో మాట్లాడి అందరి కోరికు మేరకు ప్రాబ్లం సాలో చేసినారు. ఐదు సంవత్సరాలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రజలకు మంచి పాలన అందించినారు. వారు రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం. వారికి ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు అని తెలంగాణ టైగర్స్ యువజన సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది.

## డాక్టర్ మణిదీప్ రావుకు అత్యుత్తమ మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు

– రాజ్ భవన్‌లో బహుకరించిన గవర్నర్ జిష్ణు దేవ్



సిద్ధిపేట జూలై 6 ప్రజాజ్యోతి: సిద్దిపేట పట్టణంలోని కేర్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న న్యూరో డాక్టర్ మణిదీప్ రావు కు అత్యుత్తమ మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. హైదరాబాదులోని రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల డాక్టర్ మణిదీప్ రావు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కలెక్టర్ హరి చందన, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం



జగదేవ్ పూర్ : జూలై 06(ప్రజాజ్యోతి)మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం రాచకొండ నరసమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి జగదేవ్ పూర్ మండల రజక సంఘం రజకుల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి రాచకొండ సీతయ్య అక్కారం నర్సింలు రాచకొండ బాల్ నరసయ్య రాచకొండ రాములు రాచకొండ శీను జాంగిర్ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ శ్రీధర్‌కు అంబాల పరామర్శ



చేర్యాల,జూలై 6(ప్రజాజ్యోతి): ఆకునూర్ మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ తల్లీ సుంకరి నర్సవ్వ (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ ఆదివారం శ్రీధర్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు ఆకుల గిరిధర్ గౌడ్,తాళ్లపల్లి మహేందర్ గౌడ్, తాళ్లపల్లి శేఖర్ గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్నారు





తొగుట జులై 06 (ప్రజా జ్యోతి ): తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ 2009 ఎస్ఐ బ్యాచ్ అధికారులు అందరు కలసి జనవరి 26న రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్ఐ అశోక్, బ్యాచ్ మెంట్ కు 26 లక్షల రూపాయలు, బ్లెస్సన్ జీవన్, కానిస్టేబుల్ కు 5 లక్షల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటారు. తొగుట సిఐ లతీఫ్ తెలిపిన వివరాల ప్రకారం 2009 ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఎస్ఐ బ్యాచ్ మెంట్స్ ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ఎవరైనా వారి బ్యాచ్ మెంట్స్ ఆపదలో ఉన్న అనారోగ్యంగా ఉన్న లేదా వివిధ కారణాలతో చనిపోయిన వారి కుటుంబాలకు అండగా నిలవడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా జనవరి 26 కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్యాచ్ మెంట్ అశోక్, మరణించడం జరిగింది. ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 26 లక్షల రూపాయలు అందజేశారు. అతనితో పాటు మరణించిన కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్, కుటుంబ సభ్యులను పరామర్శించి కు 5 లక్షల రూపాయలు అందజేసి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి మానవత్వాన్ని చాటారు.

## ఘనంగా నగర సంకీర్తన

– తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ




చేర్యాల జూలై6(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణంలో నగర సంకీర్తన భక్త సమాజము తృతీయ వార్షికోత్సము వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏకాదశికి భక్తులు సామూహిక నామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. ఏకాదశి వేకువ జామునే భక్తులంతా ఒక్కచోటుకు చేరుకొని చేర్యాల పురవీధుల గుండా భక్తిభావంతో నగర సంకీర్తన కోసం బయలుదేరుతారు . హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే అనే మహామంత్రాన్ని ఆలపిస్తూ తాళాలతో ,చప్పట్లతో భజన చేసుకుంటూ ముందుకు సాగుతారు. ఇలా ఏర్పడిన నగర సంకీర్తన భక్త సమాజం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రోజు అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి పాండురంగాశ్రమం, మార్క్కు వరకు భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు కష్టకాలంలో గ్రామ ప్రజలు

తొగుట జూలై 06 (ప్రజా జ్యోతి ): సిద్దిపేట జిల్లా తొగుట మండలం చందాపూర్ గ్రామంలో 7వ వార్డ్ లో గత మూడు నెలల నుంచి విద్యుత్ విధి దీపాలు వెలగడం లేదు వీధి దీపాలు వెలుగక పోవడంతో రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





### మన్నే కుల సంఘం తొగుట
## మండల అధ్యక్షుడుగా కల్లెపు భాను చందర్



తొగుట జూలై 06( ప్రజా జ్యోతి): మండల మన్నే కుల సంఘం కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి అచ్చంగారి వెంకటేష్ ఆధ్వర్యం లో ఎన్నుకోవడం జరిగింది. తొగుట మండల కమిటీ అధ్యక్షులుగా కల్లెపు భాను చందర్,గౌరవ అధ్యక్షులు కల్లెపు నర్సయ్య ఉపాధ్యాక్షులు కల్లెపు రాజు ప్రధాన కార్యదర్శి కల్లెపు బాస్కర్,సంయుక్త కార్యదర్శి కల్లెపు నవీన్ కోశాదికారి కల్లెపు చంద్రశేఖర్యువజన నాయకులు కల్లెపు కుమార్ ,కల్లెపు బాను ప్రసాద్,కల్లెపు కుమార్ సలహదారులు కల్లెపు సత్తయ్య, కల్లెపు బాల్ రాజు ప్రచార కార్యదర్శి కల్లెపు రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వెంకట్రావుపేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గా కల్లెపు నరేష్,ఉపాధ్యక్షుడు కల్లెపు రాజు,ప్రధాన కార్యదర్శి కల్లెపు స్వామి,సంయుక్త కార్యదర్శి కల్లెపు లక్ష్మీనర్సయ్య,సలహా దారులు కల్లెపు యాదగిరి,కల్లెపు భూపతి,కల్లెపు రమేష్ ప్రచార కార్యదర్శి కల్లెపు నవీన్ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మన్నే సుధాకర్ మాట్లాడుతూ మన్నే కులస్తులు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వ పతకాలు పొందడం లో వెనుకబడి ఉన్నారని వారికి ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలని వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన షమీమ్ అక్తర్ కమిషన్ కు మన్నే కులస్తులు చేసిన విజ్ఞప్తితో వారిని గ్రూప్ ఏ లో చేర్చడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. ఇంతకు ముందు అవగాహన రాహిత్యం తో ఇతర కులం పేరుతో కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవడం జరిగింది అని ఇప్పటి నుండి మన్నే కులం పేరుతోనే కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలని సూచించారు. ఉమ్మడి మెదక్,నిజామాబాద్ జిల్లాలో మాత్రమే మన్నే కులస్తులు విస్తరించి ఉన్నారని రాష్ట్ర స్థాయి ఉద్యోగాల్లో ,విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కలెక్టర్ లు,ఆర్డీవోలు ఏంఆర్వో లతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన్నే కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రనాయకులు బిక్షపతి, మార్కుక్ మండల అధ్యక్షుడు ర్యాకం రమేష్,నాయకులు బాబు,తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల అసోసియేషన్ సమావేశం

– రిటైర్డ్ ఆర్మీ జవాన్ చంద్రం



రాయపోల్ జులై 6 ప్రజా జ్యోతి జిల్లా ఎక్స్ సర్వీస్ మెయిన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు బందెల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా వాస్తవ్యులు శ్రీ గిరి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ అసోసియేషన్, తెలంగాణ హాజరు అయ్యి అసోసియేషన్ బలోపేతానికి అలాగే తెలంగాణలో తాజా మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకుంటా అని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే అధ్యక్షులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సభ్యత్వం, మండల ఇంచార్జీల నియామకం, జిల్లాలో అసోసియేషన్ ఆఫీసు కోసం ల్యాండ్ మరియు నిధుల కేటాయింపుకు సంబంధించి నిర్ణయాల తీసుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ సర్వీస్ మెన్ మరియు సర్వీస్ మెన్ పిల్లలకు సంబంధించి స్థానికత విషయంలో జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గూడూరు మల్లికార్జున్, సెక్రటరీ నీల చంద్రం, జాయింట్ సెక్రెటరీ స్కైలాబ్ రెడ్డి, ట్రెజరర్ దాసరిపల్ల జోజి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ నల్ల రామ్ రెడ్డి, కొత్త అమరేందర్ రెడ్డి మరియు సలహాదారులు వెంకటరమణ రెడ్డి, సురేష్ రెడ్డి, మండల ఇన్చార్జి లు చిల్వూరి వెంకట్ రెడ్డి, సలీమ్, సురేందర్ రెడ్డి, కాలకుంట్ల అశోక్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చేర్యాల,జులై 6 (ప్రజాజ్యోతి): చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో గుస్క రవి(42) ఆదివారం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న నాగపురి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల నిమిత్తం 12,500 రూపాయల ఆర్థికసాయన్ని నాగపురి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ తరుపున మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

- దత్తగిరిలో నారాయణ హోమం
- 5 బ్రహ్మ కమలాలతో పూజలు
- చాతుర్మాస దీక్ష ప్రారంభం



జహీరాబాద్, జులై 06( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరా సంగం:ప్రకృతికి, మానసిక ప్రశాంతతకు నిలయమైన బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం దత్తాత్రేయ స్వామి వారికి సుప్రభాత సేవ, గోపూజ, గణపతి పూజ, ఉదయం 10:15 నిమిషాలకు యజ్ఞశాల ప్రవేశం. వైదిక విద్యార్థులతో వేదమంత్రాల మధ్య ప్రవేశం నిర్వహించారు. 11 గంటలకు నారాయణ హోమం వేదమంత్రాలు వల్లిస్తూ పురోహితులు నారాయణ హోమాన్ని ప్రారంభించారు. 12 గంటలకు నారాయణ హోమం పూర్ణాహుతి నిర్వహించారు. రాత్రి మహావిష్ణువుకి ఇష్టమైనటువంటి బ్రహ్మ కమలాలు ఒకేసారి 5 వికసించాయి. ఆ పుష్పాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం మహామండలేశ్వర్ డాక్టర్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ చాతుర్మాస దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షను ఆధ్యాత్మిక పురోగతి, ఆత్మశుద్ధి, భగవంతుని కృప కోసం చేస్తారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, నందిని శ్రీ గిరిమాత, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు



### టీపొడితో విష్ణుమూర్తి
## చిత్రం వేసిన రామకోటి రామరాజు

తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన రామకోటి సంస్థ




గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 06 : తొలి ఏకాదశి పండుగను పుష్కరించుకొని విష్ణుమూర్తి చిత్రాని టీపొడిని ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకడలిలో శేషాపాన్పు పై శ్రీమన్నారాయణుడు యోగనిద్రలో జారుకునే ఆషాడ తొలి శుద్ధ ఏకాదశినే తొలి ఏకాదశి లేదా శయనైక ఏకాదశి అంటామన్నారు.

## అల్ ది బెస్ట్ చైతన్య శ్రీ..

ఇండియా టీంకి ఆడాలి

– చైతన్య శ్రీని సన్మానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రజాజ్యోతి :జాతీయ స్థాయి అండర్ 17 ఫుట్బాల్ టీం ప్రాబబుల్స్ కు ఎంపిక అయిన సిద్దిపేట ఫుట్బాల్ క్లబ్ క్రీడాకారిణి చైతన్య శ్రీ ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతియ మహిళా ఫుట్బాల్ టీం లో ఎంపికయి సిద్దిపేట పేరు నిలబెట్టాలన్నారు. ఈ సందర్భంగా అల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమం లో సిద్దిపేట ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్,సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సాజిద్, చైతన్య శ్రీ ఫాదర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



జగదేవపూర్: జూలై 06(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో వట్టిపల్లి గ్రామానికి చెందిన ఎర్రవల్లి కరుణాకర్ ఇటివల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. ఆదివారం స్థానిక కాంగ్రెస్ నేతలు బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 60 వేలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజేంద్రరెడ్డి, వెంకట్ రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రావణ్, మునీర్, అమరెందర్రెడ్డి, బాలరాజు, కరుణాకర్, సూరి, శ్రీకాంత్, సాయిలు మొదలైనవారు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



జగదేవపూర్: జూలై 06(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన చిప్ప లచ్చమ్మ ఇటివల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం మాజీ యం పి టి సి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మృతిరాలి కుటుంబం పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాలరాజు రెడ్డి, సబ్బన్ రాజు, నాయకులు చిప్ప నరేందర్, నర్సింహా రెడ్డి, తెడ్డు ప్రకాష్ పాల్గొన్నారు.

# తాండూర్ హౌసింగ్ డిప్యూటీ డిఈ బదిలీ

## - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాను - డిప్యూటీ డిఈ కలిముద్దీన్ వెల్లడి

**తాండూర్ జూలై 6 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ డివిజన్ పరిధిలో గృహ నిర్మాణ శాఖలో డిప్యూటీ డిఈగా విధులు నిర్వహిస్తున్న కాలిముద్దీన్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురోగతి సాధించగలిగానని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గృహ నిర్మాణ శాఖ సూచనలను పాటించే విధంగా అవగాహన కల్పించానని చెప్పారు. తాండూర్ సబ్ డివిజన్లో విధులు నిర్వహించిన కాలంలో తాను చాలా సంతృప్తి చెందనని చెప్పారు. అదే స్థాయిలో ఉన్నతాధికారుల మన్ననాలు పొందడం కూడా నాకు గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం ఉన్నత



అధికారుల ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లడం జరుగుతుందని చెప్పారు. తనకు సహకరించిన అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని మండలాల వారీగా ఇండ్ల నిర్మాణ దశలను వివరించారు పెద్దేముల్ మండలంలో 259 ఇండ్లు, తాండూర్ లో 341, బషీరాబాద్ 196, యాలాల 115 ఇండ్లు నిర్మాణా దశలో ఉన్నాయని వివరించారు.

**తాండూరు హౌసింగ్ డిప్యూటీగా డిఈగా ఎం చందర్! :** తాండూరు సబ్ డివిజన్ గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ డి ఈ గా వికారాబాద్ జిల్లా కోడంగల్ డివిజన్లో గృహ నిర్మాణ శాఖలో డిఈగా విధులు నిర్వహిస్తున్న ఎం చందర్ తాండూరు సబ్ డివిజన్ గృహ నిర్మాణ శాఖ ఇంచార్జి డిప్యూటీ డిఈగా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఘనంగా పండుగల సాయన్న జయంతి

## - పండుగల సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్

**పరిగి, జూలై 06 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పరిగి మునిసిపాలిటీలో తెలంగాణ పోరాట యోధుడు పండగల సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు సమాంతరంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడడంమే కాకుండా సామూహిక వివాహాలను నిర్వహించడం, ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు కందురల పేరుతో సామూహిక భోజనాలు ఏర్పాటు చేయడమే కాకుండా సామాజిక సమానత్వానికి కృషిచేసిన గొప్ప సామాజిక ఉద్యమకారుడు పండుగల సాయన్న అని రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ అన్నారు. పండుగల సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వము పండుగల సాయన్న విగ్రహాన్ని ట్యాంకుబండ్ పై ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ పరిగి మున్సిపల్ అధ్యక్షుడు దోమ శ్రీశైలం ముదిరాజ్, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దవాఖాన కృష్ణ ముదిరాజ్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ ముదిరాజ్, సంఘం కార్యవర్గ సభ్యులు కృష్ణ ముదిరాజ్, పరుశమోని బాబు ముదిరాజ్, నారాయణ ముదిరాజ్, అనిల్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్ అలాగే ప్రజాసంఘాల నాయకులు వెంకట్ ఎర్రన్ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శరణు బసప్ప

## - లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తారిస్తా - నూతన అధ్యక్షుడిగా తనపై మరింత బాధ్యత పెరిగింది - నూతన అధ్యక్షుడు గా ప్రమాణం చేసిన శరణు బసప్ప







**తాండూర్ జూలై 6 ప్రజాజ్యోతి :** తాండూర్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా శరణు బసప్ప ఎన్నికయ్యారు. ఇదివరకు లయన్స్ క్లబ్ సభ్యునిగా కొనసాగుతూ తాండూరు ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గత 10సంవత్సరాల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పాటు లయన్స్ క్లబ్ కు సభ్యునిగా పరిచయం చేసి ఈ రోజు నూతన అధ్యక్షునిగా మీ ముందు నిలబడటానికి కారణమైన స్వర్గీయ కోట్రిక వెంకటయ్య నాకు ఆదర్శనీయుడని చెప్పారు. ఆ మహానియుని ఆసిస్సులతో నె ఇంతటి స్థాయికి రాగలిగానని చెప్పారు. తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మీ అందరి సహకారంతో నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేసి తనకు మరింత బాధ్యత పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదివరకు తాండూరులో కూడా కంటి చికిత్సలు, ఉచిత హెల్త్ క్యాంపులు, అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్స్,విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు లాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇక ముందు కూడా మీ అందరి సూచనలు, సలహాలు సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టి తాండూరు లయన్స్ క్లబ్ సేవలు అందరికీ ఆదర్శప్రాయంగా ఉండే విధంగా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా, పిడిజి, ఇన్స్టలేషన్ ఆఫీసర్ హరినారాయణ బట్టాడ్, విశిష్ట అతిథి తాండూరు డీఎస్పీ బాలకిష్ట రెడ్డి,రీజినల్ చైర్మన్ మనోహర్ రెడ్డి, జోనల్ చైర్మన్ రాజు భయంకర్, పిడిజి ప్రతినిధి రమేష్ చంద్ర పండిత్, సల్లా దామోదర్, చంద్రశేఖర్, ఓం ప్రకాష్ సోమని పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు నూతన పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలు







**మోమిన్ పేట్ జులై 6 ప్రజా జ్యోతి :**

మోమిన్ పెట్ మండల్ పరిధిలో దుర్గం చెరువు గ్రామంలో పీర్ల పండుగ ఎంతో సంతోషంగా గ్రామస్తులు ఆటపాటలతో సంతోషపరిచారు గ్రామ మహిళలు గ్రామ పెద్దలు ఆటపాటలతో మౌలాలిని సంతోషపరిచారు దుర్గం చెరువు గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో సంతోషంగా పండగ జరుపుకుంటామని కులమత బేధాలు లేకుండా ఐక్యత కలిగి ఒకరి పట్ల ఒకరు విశ్వాసంతో పీర్ల పండుగను సంతోషగ గ్రామస్తులు పాటలు పాడుతూ ఆటలాడుతూ ఎంతో సంతోషంగా జరిపారని ముస్లిం పెద్దలు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ముస్లిం పెద్దలు సదర్ షరీఫ్. మైతాపు . మైబు. గోరె సాబ్. ముస్లిం పెద్దలు గ్రామ పెద్దలు హరిశంకర్ మాజీ సర్పంచ్ వేమారెడ్డి మాజీ సర్పంచ్ కొండకర్ల మల్లయ్య మైనార్టీ వార్డు నెంబర్ మైబు శ్రీనివాస్ గౌడ్ వెంకటేశం గౌడ్ దుర్గం చెరువు వెల్చాల్ మాజీ ఎంపిటిసి కుషల్ కుమార్ వివిధ నాయకులు ప్రతి ఒక్కరు సంతోషం పరిచారు పీర్ల పండుగను ఎంతో సంతోషంగా పండగ చేయడం వలన మౌలాలి దేవుడు మన గ్రామంలో సరైన సమయానికి వర్షాలు కుర్శిమంచిగ పంటలు పండాలని మౌలాలి దేవుడిని గ్రామం ప్రజలందరూ వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ బంధ బస్సుల చేత ఇబ్బందులు కలగకుండా గ్రామ అంతా సంతోషంగా ఆటపాటలు ఆడుకోవడం జరిగింది.



# యాంటీ రేబీస్ టీకాలు వేయించాలి

## - చేవెళ్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతిరెడ్డి

**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి) :** జంతు ప్రేమికులు తమ పెంపుడు శు నకాలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించి జంతు సంక్రమిత వ్యాధులను నివారించాలని చేవెళ్ల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతిరెడ్డి ప్రజలకు సూచించారు. ప్రతి సంవత్సరం జులై 6న నిర్వహించే వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా చేవెళ్ల పశు వైద్యశాలలో ఉచిత రెబిస్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ ఎనిమల్ హస్బెండ్రీ) డాక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. 12 కుక్కలు రెండు పిల్లలకు రేబిస్ వ్యాక్సిన్ వేసామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేబిస్ వ్యాధి జంతువుల ద్వారా మానవులకు సంక్రమించే అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటని దీని నివారణకు వ్యాక్సినేషన్ ఒకటి ప్రధాన మార్గం అని తెలిపారు. ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిరంతరంగ కొనసాగే ప్రక్రియ అని వాక్సినేషన్ వేయించన వారు పెంపుడు జంతువులకు పశు వైద్యశాలలో రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. పెంపుడు కుక్కలు పిల్లలకు తప్పనిసరిగా రెబిస్ వ్యాక్సిన్ వేయిస్తే కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి కూడా రక్షణ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖలీల్ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి,జూలై 06 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు,విశిష్ట విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడుడాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా హుడా కాలనీలో హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్రరావు,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు రామ్ రెడ్డి,ఇతరులు పాల్గొన్నారు.

# ఇజ్జత్ నగర్‌లో నాల్గవ మహాసభలో ఎరుపెక్కిన శేరిలగంపల్లి

## - ఎలక్షన్ ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సిపిఐ 4వ మహాసభ.ఇజ్జత్ నగర్ లో జరిగిన సందర్భంగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అరులందరికీ అందాలని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వని పక్షంలో పేదలకు కనీసం 50 గజాల ఇంటి జాగానైనా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 500 కి సిలిండర్ మహిళలకు 2500 లాంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల ఉండడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ నూతన మండల కార్యదర్శులను సహయ కార్యదర్శిలను రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రకటించారు నూతనంగా శేర్లింగంపల్లి సిపిఐ మండల కార్యదర్శి టి రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శిగా కె చందు యాదవ్ 15 మంది కార్యవర్గ సభ్యులతో 31 మంది కౌన్సిల్ సభ్యులతో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలియజేశారు నూతనంగా ఎన్నికైన కార్యదర్శి టి రామకృష్ణ సహాయ కార్యదర్శి కే చందు యాదవ్ రాబోయే కాలంలో పేద ప్రజల పక్షాన నిలబడి పేద ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలను అందే విధంగా పోరాటాలు నిర్వహించాలని వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో సిపిఐ నాయకులు కార్యకర్తలు కార్మికులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన బ్రహ్మ కమలం





**పరిగి, జూలై 06 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం గడి సింగాపూర్ గ్రామానికి చెందిన కావలి చిన్న వెంకటయ్య ఇంటి ప్రాంగణంలో అరుదైన పుష్పం బ్రహ్మ కమలం వికసించింది. బ్రహ్మ కమలం సంవత్సరానికి ఒకసారి మాత్రమే వికసిస్తుందని, అందుకే ఈ పువ్వు నిజంగా ప్రత్యేక మైనది. ఇది జూలై, ఆగస్టు మధ్య వర్షాకాలంలో పూస్తుందని కావలి చిన్న వెంకటయ్య తెలిపారు. తన ఇంటి ప్రాంగణంలో ఇన్ని బ్రహ్మ కమలం పువ్వులు పూయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. బ్రహ్మకమలం చూడాలంటే అదృష్టం ఉండాలని అందరి చెబుతుంటారు. భారతీయ సంస్కృతిలో దీనికి చాల ముఖ్యమైన స్థానం ఉంది. దీనిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉంటాయి. పరమ శివుడికి బ్రహ్మకమలం చాలా ఇష్టమని పురాణాలు చెబుతున్నాయి.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుక



**దోమ జూలై 06 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర.పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడని, పండుగ సాయన్న పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా,తెలంగాణ రాబిన్‌హుడ్‌గా సుపరిచితుడు,ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, పేదలకు పంచినట్టుగా మాత్రమే దూర ప్రాంతాల వాళ్ళు అనుకుంటారు. కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి,వారిని ఎదిరించి,తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడని, కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్‌లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారని తెలియజేస్తూ పండుగ సాయన్న పోరాట స్పూర్తి ని నేటి యువకులు ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంపల్లి చందు,రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్, రాఘవేందర్, మొగులయ్య, చంద్రకాంత్, సత్యనారాయణ, గుర్రప్ప,చెన్నయ్య, కిట్టు, శంకరయ్య,రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు ..

## హుస్సేన్ పీర్ల మసీదుకు పోటెత్తిన భక్తులు



**యాలాల్ జులై 6 ప్రజా జ్యోతి :** యాలాల మండల కేంద్రంలోని హసన్, హుస్సేన్ పీర్ల మసీదుకు భక్తజనం పోటెత్తింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల రాకతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. భక్తులు మేళ తాళాలతో పెద్ద పీర్ల గడ్డ హసన్, హుస్సేన్ పీర్ల చావడీని దర్శించుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు హసన్, హుస్సేన్ లకు గొర్రెలు, మేకలతో కందూర్లు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. మరి కొందరు బెల్లం, పుట్నాలు, గోధుమలతో తయారుచేసిన మలీజా నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబాలు పీర్ల చావడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహమ్మదీయ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె శీను ఉపాధ్యక్షులు మోయిస్ గౌరవాధ్యక్షులు మారుతి యు శేఖర్ పేరు మధుసూదన్ రెడ్డి మన్సూర్ జోగు నరసింహులు పాల్గొన్నారు

# పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ తప్పనిసరి వేయించాలి

## - వికారాబాద్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 06 (ప్రజాజ్యోతి):** పెంపుడు జంతువులకు వ్యాక్సిన్స్ తప్పనిసరి వేయించాలని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా వికారాబాద్ ఏరియా పశు వైద్యశాలలో జునోసిస్ డే ను వికారాబాద్ డిఎస్పి ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కుక్క జంతువే కాకుండా ఇంట్లో మనిషిలా అయిపోయింది అందుకని మనము మన ఇంట్లో పెంచుకునే కుక్కలను క్రమం తప్పకుండా డాక్టర్ సలహాలు తీసుకుంటూ వాటికి కావలసిన వ్యాక్సిన్లు వేసుకోవాలని సూచించారు. ఈ జునోసిస్ డే సందర్భంగా ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి డాక్టర్ కె. పూర్ణచంద్రరావు ని అభినందించారు. ఆదివారం మొత్తం 36 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చారు. ఇందులో పోలీసు కుక్కలకు వ్యాక్సిన్లు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి పూర్ణచంద్రరావు, డాక్టర్ పరమేష్, సిబ్బంది హాజీ, అశోక్, మహేష్ జగన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ధారూర్ జులై 06(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బలే శోభారాణి, శేఖర్

రాయికల్ జులై 06 (ప్రజా జ్యోతి)
తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి అనుగ్రహంతో మహిళలు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పురోహితులు



గురులింగం విక్రమ్ ,సుధీర్,విజయ్ మరియు బాలె శోభ రాణి, మాజీ సర్పంచ్, బాలె చంద్ర శేఖర్,మాజీ ఎంపీటీసీ, గ్రామస్తులు పాలుగోనారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

### పాలాభిషేకం చేసిన కోనాపూర్ గ్రామస్తులు

కొడిమ్యాల,జూలై 06,(ప్రజాజ్యోతి):
కొడిమ్యాల మండలం కోనాపూర్ పరిసర గ్రామ ప్రజలు,రైతులు విద్యుత్ కొరతతో ఇబ్బందిపడుతున్న విషయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా వారి కోరిక మేరకు 33/11 కెవిఏ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేపించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే చిత్రపటానికి



పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోకల శ్రవణ్, అప్పరకొండ విజయ్,దుమాల నర్సయ్య,పులి అంజయ్య,సంతోష్ అద్దకేట్,తిరుపతి,దుర్గయ్య,శ్రీనివాస్,రమేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

జగిత్యాల టౌన్(ప్రజా జ్యోతి) జులై 6

ప్రముఖ న్యాయవాది బిట్ల నర్సయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఆయనను ఘనంగా సన్మానించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నర్సయ్య పాతిక సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో రాణిస్తూ ఆయన కంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. నరసయ్య సేవల్ని గుర్తించిన ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా



నర్సయ్య మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలువురు మాట్లాడుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన బిట్ల నర్సయ్య మన వాకర్స్ అసోసియేషన్లో సభ్యులుగా ఉండడం మన అసోసియేషన్ కి ఒక గౌరవం అన్నారు. అందరితో కలివిడిగా ఉండే నర్సయ్య తో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ సురేష్,ఉపాధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సాగి శ్రీధర్ రావు, గౌరవ అధ్యక్షులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ గ్రామం లో ఘనంగా మొహరం వేడుకలు



రాయికల్ జులై 6 ప్రజా జ్యోతి
అల్లీపూర్ గ్రామంలో మొహరం పండగ సంబరాలు ఘనంగా జరిగాయి యువకులు పులి వేషధారులు వేసి మొక్కులు చెల్లించి చాల ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు పీరీల ఊరేగింపులో గ్రామ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

జగిత్యాల టౌన్, జూలై 06, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని వివిధ ఆలయాలలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక పురానిపేట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి ఆలయంలో ఉదయం 4 గం ల నుండి 6 గం వరకు స్వామివారి మూల విరాట్ కి భక్తులచే ప్రత్యేక పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు తదుపరి స్వామి వారికి పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శనము ఇచ్చారు ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు



# ఆషాఢమాసం - సృష్టి రహస్యం, ఆచారాల ఆనవాళ్లు

### ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

జగిత్యాల, జులై06, ప్రజాజ్యోతి
ఆషాఢమాసం పుట్టుక ప్రకృతి జీవచక్రానికి సంబంధించిన ఒక సూత్రమైన ఆధ్యాత్మిక కాలమాన చిహ్నం. ఇది ఉత్తరాయణదిశలో వచ్చేఉత్తరాషాఢనక్షత్రానుకూలంగా ఏర్పడిన కాలపరిమాణం. ఈ మాసంలో భూమిపై వేడి పెరుగుతుంది. ఆ వేడి వర్షానికి కారణమవుతుంది. వర్షాలు జీవనానికి మూలం, విత్తనాల మొలకెత్తుదలకు ఇది అవసరమైన కాలం. ఇదే భగవంతుని సృష్టి నైమిత్తికత్వం. ఇలాంటి శక్తివంతమైన ప్రకృతి మార్పుల నేపథ్యంలో మానవసంతానం విషయంలో సంతులనాన్ని పాటించాలనే సంకల్పమే పెద్దలు ఆచారాల రూపంలో మనకు అందించారు. ఆషాఢ మాసంలో పెళ్లైన వధూవరులు కలసి ఉండరాదు అనే ఆచారం దీనికి ఉదాహరణ. ఈ కాలంలో వాతావరణ మార్పుల వల్ల కొత్త సూక్ష్మజీవులు జన్మిస్తాయి. వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముంటుంది. వైద్య సదుపాయాలు లేకుండా ఉండే పూర్వకాలంలో, గర్భధారణ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడమే ఈ ఆచారాల వెనుక ఉన్న మౌలికత. అందుకే కొత్త వధువు అత్తవారింట ఉండకూడదు, ఆమెను పుట్టింటికి పంపించే ఆచారం ఏర్పడింది. ఇది కేవలం శాస్త్రీయం మాత్రమే కాదు, ఆధ్యాత్మికతను అద్భుతంగా మిళితం చేసిన సంస్కృతి. శ్రీమహావిష్ణువు పాలకడలిలో ఆరు నెలలు శయనిస్తాడనే విశ్వాసంతో, ఆషాఢం మొదలుకొని ఆరు నెలలు శుభకార్యాలు నిర్వహించకూడదు అనే సంప్రదాయం ఏర్పడింది. విష్ణు తేజం లేని ఈ కాలాన్ని సూన్య మాసంగా పరిగణించేవారు. ఆషాఢ మాసంలో కొత్తగా పెళ్లైన వధువు పుట్టింటికి పంపించే సాంప్రదాయాన్ని ఆషాఢా పట్టీ, శ్రావణంలో తిరిగి అత్తవారింటికి తీసుకురావడాన్ని శ్రావణా పట్టీ అంటారు. ఇవి కుటుంబ బంధాల పరస్పర ప్రేమను, గౌరవాన్ని సూచించే అనుభూతులు. ఈ మాసంలో ప్రారంభమయ్యే చాతుర్మాస వ్రతము ఆరోగ్యకర జీవనశైలికి మార్గదర్శకం. ప్రతి మాసం ఒక పదార్థాన్ని వదలడం వల్ల



శరీరానికి డిటాక్స్ లాంటి ప్రయోజనం కలుగుతుంది:

ఆషాఢం: ఆకుకూరలు వద్దు (విరోచనాలు, జీర్ణ సమస్యలు నివారించేందుకు)
శ్రావణం: పెరుగు వద్దు (అమ్లత్వాన్ని నియంత్రించేందుకు)
భాద్రపదం: పాలు వద్దు (గొర్రెలు, ఆవుల కలుషిత పాలు వల్ల వచ్చే ప్రమాదం నివారించేందుకు)

ఆశ్వీయుజం %-% కార్తీకం: పప్పుదినుసులు వద్దు (శరీరానికి తేలికపాటు చేయడానికై)
ఇవన్నీ కాలానుగుణంగా ఆరోగ్య పరిరక్షణకు ఏర్పడిన సంప్రదాయాలే గానీ మూఢనమ్మకాలు కాదు.
ఈ విధంగా, ఆషాఢ మాసం ఒక పరిపూర్ణ జీవనశాస్త్రాన్ని, శాస్త్ర సమ్మేళనాన్ని, ఆధ్యాత్మికతను, ఆరోగ్యపరంగా మానవ జీవన రహస్యాన్ని విశదీకరించే అద్భుత కాలగణన. మన పెద్దలు ఈ సూత్రాలను సామాజిక నియమాలుగా మలచి, ఆరోగ్యసంపన్నమైన సమాజాన్ని నిర్మించారు.

## తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ..

జగిత్యాల టౌన్, జులై 06 ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ ని నిర్వహించారు 2025జులై 6 ఆదివారం (భానువారే ) ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, ఏకాదశి పర్వదినం సందర్భంలో ప్రత్యేక పల్లకి సేవను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు సూర్య భగవానుని విశిష్టత ను వివరిస్తూ ఆదివారంసూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, ధాన్యం, మాను ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. ఏకాదశిపర్వదినంపురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ



నిర్వహించారు
ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ ఫౌండర్ %ఉ%చైర్మన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పల్లెర్ల ఉమాపతి, మార రాజేశం, గూడూరు శ్రవణ్ కుమార్, సంపత్రి, ప్రవీణ్ మనోహర్ అర్చకులు చిలకముక్కు విష్ణు తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యానికి ఐక్యతకు ప్రతీక మొహర్రం పండుగ

### దావా వసంత సురేష్

జగిత్యాల టౌన్, జులై 06, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో 2025 జులై 06 ఆదివారం రోజున మొహరం పర్వదినాన్ని పరిష్కరించుకొని జగిత్యాల పట్టణంలో పీరులను దర్శించుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూత్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక,రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు తెలంగాణ ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతను, గంగా–జమునా తెహజీబ్ను చూపే సందర్భం అని అన్నారు. ఈ పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్న





అందరికీ మొహర్రం పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్ బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు అనురాధ లక్ష్మి రిజ్వాన్, గంగిపెల్లి వేణు,పెడం గంగాధర్, నీలి ప్రతాప్ సన్నిత్ రావు ,బాలే చందు రాజేష్ గాజుల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

కరీంనగర్ బ్యూరో,జూలై 06, (ప్రజాజ్యోతి)

జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహనీత, భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు . తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చింద అంజి ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణ వద్ద 11 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే



దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోడీ సర్కార్ విజయవంతం పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశ దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోదీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తూరి శ్రీనివాస్, 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చింద అంజి, బండి స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్ బ్యూరో,జూలై 06, (ప్రజాజ్యోతి)

నగరంలోని ఆరేపల్లి మెయిన్ రోడ్డులో మసీద్ వద్ద నుండి ఎస్ఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గత పాలకులు శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని అన్నారు. నగరం విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాల్సిన అవసరముందని అధికంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా ప్రణాళిక తయారు చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్,ఎల్లలు వేణు,తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి,బుర్ర గౌరయ్య,బత్తిని అనిల్, శ్రీకాంత్,అనిల్,రాజయ్య,బాలమల్లు,సాగర్,మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాడాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చొప్పదండి, జులై 6 (ప్రజాజ్యోతి):
నెహ్రూయువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో ఆదివారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత అని కొనియాడారు. బ్రిటీష్ వారు భారత దేశాన్ని చీల్చి పాకిస్తాన్ ఏర్పాటు చేస్తే, పాకిస్తాన్ పుట్టక ముందే దాన్ని చీల్చిన ఘనత ఆయనదని అన్నారు. దేశంలో జాతీయవాద రాజకీయానికి ఆ



మహనీయుని అంకురార్పన ఇవాళ మహావృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ,అనిల్,చల్లా అనూష్ ,జాగిరి రాజేందర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మినీ డోర్ ఆటో యూనియన్ కార్యవర్గం

చొప్పదండి, జూలై 6 (ప్రజా జ్యోతి):
చొప్పదండిలో ఆదివారం భారత మినీ డోర్ ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా చొక్కల లక్ష్మణ్,



అధ్యక్షులుగా చొక్కాల రమేష్, ఉపాధ్యక్షుడిగా కొక్కుల కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఒలువత్తుల రవి, కోశాధికారిగా బరిబద్దల మన్మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాలారి ప్రసాద్, యాను తిరుపతి, సభ్యులు లంక రవి, పోగుల రమేష్, నరుకుల గంగరాజు, కల్లపెల్లి శంకర్, కోడూరు లక్ష్మణ్, ఎగ్గోల్లు రాజకుమార్, ఘర్షకుర్తి భీమయ్య, చీకట్ల శంకర్, తడగొండ వెంకటస్వామి, రేగుల సతీష్, వెలుగు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్....సింగరేణి చైర్మన్

### 20వేలకు పైగా మొక్కలు నాటిన బలరాం బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

గోదావరిఖని , జులై 6 (ప్రజా జ్యోతి)

పర్యావరణ పరిరక్షణకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నడుం బిగించారు. ఒకవైపు సింగరేణి వల్ల విధ్వంసం జరుగుతున్నప్పటికీ మరో వైపు ఈ విధ్వంసాన్ని కొంతవరకైనా అధిగమించేందుకు తనవంతుగా పర్యావరణాన్ని



పరిరక్షిస్తున్నారు. అధికారం హోదా పక్కన పెట్టి సాధారణ శ్రామికుని వలె పలుగు,పార పట్టుకొని స్వయంగా వేలాది మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిస్తున్నారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్.బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలో స్వయంగా 19,570 మొక్కలను నాటి శభాష్ అనిపించుకున్నారు. చైర్మన్ నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరుగుతున్నాయి. ఆదివారం గోదావరిఖనిలో వెయ్యి మొక్కలు నాటేందుకు సింగరేణి ఆర్జీవన్ యాజమాన్యం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. బలరాం ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా 500 మొక్కలను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఇళ్ల స్థలాల పట్టాలను అందజేత

### తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి స్థానిక కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి,సుజాత నగర్,పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎస్ ఆర్ టి ,మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూతొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామం ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు.రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు.ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇస్తున్నాం.ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా జరుగుతుంది.భవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి.ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదు.మొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేశాం నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం






చేయడం జరుగుతుంది.మహిళలకు ఉచిత బస్సు, రూ.500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రజల,రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది.ఆనాటి ప్రభుత్వం సౌలభ్యం,ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టేది.ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది అన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూబాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వాలో జన్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయకుడు కాదు ఆయన అణగారిన అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యుడు భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత



కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లురావు, లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వేంకటేశ్వరరావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజని కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొట్టెముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్,జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ,భూక్యా సురేష్ నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ, శ్రీనివాస్, రమణ, ఫరీద్ ఖాద్రి, యూసుఫ్,బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి, గుంటి భవాని,రమాదేవి,నీలవేణి,సుకన్య,అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గెలాక్సీ కేఫ్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సారథి నగర్ ప్రాంతంలోని ఎం బి గార్డెన్ పరిసర ప్రాంతంలో స్వయం ఉపాధి లో భాగంగా అంబటి నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ కేఫ్ 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ప్రారంభోత్సవ అనంతరం మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో నూతనంగా యువకులు ఆకర్షిస్తూ స్వయం ఉపాధిగా ఇటువంటి అనేక కేఫ్ లు



ప్రారంభించడం జరుగుతుందని.సాయంత్రం విరామ సమయంలో కొంత రిలాక్స్ దిశగా టి, కాఫీ, గ్రీన్ టీ లతో సేదతీరుతూ మిత్రులతో సంభాషణ వేదికలుగా ఈ కేఫ్ లు ఉ ఉండడం శుభప్రదమని తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసిన డివిజన్ మాజీ కార్పొరేటర్, సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణ,మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్,వేల్పుల శ్రీను, బండ వెంకటేష్, చింటూ నిరంజన్,ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు.

సత్తుపల్లి జులై6(ప్రజా జ్యోతి).

భారత రాజకీయ వ్యవస్థలో అరుదైన ముద్ర వేసి, సంఘసంస్కర్త, రాజకీయవేత్త,మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఆయన విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఒక దారిలో పెట్టిన ఉప ప్రధాని అని, ఇండియా, పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తూ,యుద్ధం గెలుపొందే దిశగా ప్రయత్నించిన మహనీయుడని,ఆయన ఎన్నో త్యాగాలతో,ఎన్నో పదవులు చేసి భారత దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. భారతదేశంలో హరిత విప్లవం, వ్యవసాయ ఆధునీకరణ చేయూతలో ముఖ్య పాత్ర పోషించిన ఘనుడని అన్నారు. ఆ వ్యవసాయం మార్గమే భారతదేశం మొత్తం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నదని అన్నారు.అలాంటి మహనీయునికి నివాళులర్పించడం అదృష్టమని,అలాంటి నాయకులు ఉండబట్టే భారతదేశం అత్యున్నతమైన స్థాయిలో ఉ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గాదె చెన్నారావు, వంగరి రాజేష్,గఫర్,రఫీ చారి, అంగోతు రామారావు,షరీఫ్ మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, విజయసారథి రెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, మందపాటి పరంజ్యోతి, ఉడతనేని అప్పారావు, మధు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

### పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు.హౌజింగ్ పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని,పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు.గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేద సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు.93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్,గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం,గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని,రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేలరూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు.సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని,ప్రభుత్వం అందించే ఐదు

నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆదివారం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని,ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు.నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు,రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు.పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం చొరవతో అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో



లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్,స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర,ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది కోసం పాఠశాలలను అభివృద్ది చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్,రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా,పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,టూరిజం ఎస్.ఈ.సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత,హౌసింగ్ పి.డి.శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం, చింతపెంటి గూడెంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్ గత పది సంవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం,రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలు చేస్తాం.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం కొద్దిరోజుల క్రితమే అర్హులైన రైతులందరి ఖాతాల్లో ఎకరానికి రూ. 12వేల చొప్పున తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేయడం జరిగింది.పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాంఅన్నారు.

## చిన్నారికి మట్టా ఆశీర్వాదం.

సత్తుపల్లి జులై6(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన మొండ్రు శ్రీదేవి తన మనవరాలు హాదియా మొదటి జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ



సందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో పానెం వెంకటేశ్వర్లురావు కాలుకు శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో నిర్వహించగా,ఆయనను పరామర్శించారు. ఆయన వెంట ఉడతనేని అప్పారావు, నరుకుల్ల అప్పారావు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్,నరుకుల్ల రవి, కాంగ్రెస్ కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

### ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు.

సత్తుపల్లి జులై6(ప్రజా జ్యోతి ).

ప్లాస్టిక్ సంచులు వినియోగాలు నిరోధిద్దాం, ప్లాస్టిక్ సంచుల వల్ల సమాజంలో రానున్న రోజుల్లో పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తుంది ప్లాస్టిక్ వల్ల భూమి నీరు పంట పొలాలు మనం పీల్చే గాలి కూడా కాలుష్యం అయిపోతున్నాయి అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం ఈ దేశంలో ప్రభుత్వంతోపాటు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు నేటి విద్యార్థులు ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ఈ ప్లాస్టిక్ ను నిషేధించాలని మద్దతు తెలపాలని ఎస్సీ ఎస్టీ పరిరక్షణ అభివృద్ధి జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మన గ్రామంలో మన చుట్టూ ఉండే వ్యాపారస్తులకి క్లాత్



బ్యాగులను వాడాలని,తమ వంతుగా భావింది భవిష్యత్తులో పర్యావరణాన్ని హితం కోసం ప్రభుత్వ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు, ప్రజలు సహకరించాలని కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ బాబు, మేడుగు వెంకటేష్, వందనపు భాస్కరరావు, సుగ్గల బాబురావు, రాచమల్ల రాము,కర్నాటి వెంకట్రావు, కక్కర్ల మాణిక్యాల రావు పాల్గొన్నారు ఉన్నారు.

## నూతన వస్త్రాలంకరణ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వాస్తవ్యులు బాణాల.సతీష్,జ్యోతి కుమార్తెలు కార్తీక సాయి, రోషిణీ చిన్నయి ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం సత్యనారాయణపురం టీ సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఖమ్మం నగర ఓ బి సి సెల్ చైర్మన్ బాణాల.లక్ష్మణ్,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ప్రభాకర్,రవి,నవీన్



## చైనాలో అధికార మార్పిడి!?

మొదటిపేజీ తరువాయి..

నిబంధనలపై దృష్టి పెట్టింది.వయోభారం కారణంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తప్పుకుంటారన్న ప్రచారానికి మరింత బలం చేకూరుతోంది. చైనాలో అత్యంత శక్తివంతమైన అధికార కమ్యూనిస్టు పార్టీ కీలక శాఖలకు ఆయన



అధికారం అప్పగించడం ప్రారంభించారు. జిన్‌పింగ్ తన 12 ఏళ్ల పాలనలో అధికార పార్టీ విభాగాలకు అధికారాలు బదలాయింపు చేపట్టడం ఇదే తొలిసారి. అధికార బదిలీకి లేదంటే పదవీ విరమణకు జిన్‌పింగ్ సన్నాహాలు చేయడంలో ఇదో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు చెందిన 24 మంది సభ్యుల పొలిటికల్ బ్యూరో జూన్ 30న సమావేశమై పార్టీ రాజ్యాంగం పనితీరుపై నూతన నిబంధనలపై సమీక్షించినట్లు అధికార జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. ఆ సమావేశానికి స్వయంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వం వహించారు. నూతన నిబంధనలు సీపీసీ సెంట్రల్ కమిటీ తీసుకునే నిర్ణయాలు, ఆలోచనాత్మకంగా, అన్ని సంస్థలతో సమన్వయంగా ఉండాలని ఈ సందర్భంగా జిన్‌పింగ్ నొక్కి చెప్పారని సమాచారం. తద్వారా ఆయా సంస్థలు మరింత ప్రభావవంతమైన నాయకత్వం, కీలకమైన అంశాల్లో సమన్వయం, ప్రణాళికలపై బాగా దృష్టి పెట్టేలా ఉండాలని ఆదేశించారని జిన్హువా వార్తా సంస్థ వివరించింది. పొలిటికల్ బ్యూరో సమావేశం అధికార బదలాయింపునకు సంకేతమని భావిస్తున్నారు.

## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?

మొదటిపేజీ తరువాయి..

ఓర్వలేకపోతున్నారా? అంటూ మాజీ మంత్రి హరీశ్ రావును నిలదీశారు. నిరంతరం రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు జారీ చేసిన హెచ్చరికలకు ఆదివారం ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. అదే స్థాయిలో ఘాటు విమర్శలు చేశారు. 'అబద్ధాలను గోబెల్స్ కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీశ్ రావుకు అలవాటైపోయింది. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్‌లో రైతులను ఆందోళనకు గురి చేసి గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ పార్టీ నాయకులది' అని ఉత్తమ్ తెలిపారు.'తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిస్తే ఓర్వలేని గుణం బీఆర్ ఎస్ లీడర్లది. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ ఇప్పటికీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. అవి అక్కరకు రాని పరిస్థితిలోనే ఉన్నాయి' అని ఉత్తమ్ వివరించారు. హరీశ్ రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం తమకు లేదని కొట్టిపారేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం, అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని లిఫ్ట్ చేయాలి' అని వివరించారు.'కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు పదే పదే మాట్లాడటం వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే మంచితనం లేదు. ప్రజల ప్రయోజనాలను బీఆర్ఎస్ లీడర్లు మరిచిపోయారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. 'కల్వకుర్తి పంపులు ప్రతి ఏడాది జూలై చివరిలో లేదా ఆగస్ట్ ఒకటో తేదీన విడుదల చేసి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారు. ఈసారి అలానే చేస్తాం' అని వివరించారు. రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల నీటిని ఎప్పుడు విడుదల చేయాలి? ఎంత ఆయకట్టుకు ఇవ్వాలి? ఈసారి ఎంత సమర్థంగా వాడుకోవాలనేది ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది' అని ఉత్తమ్ వివరణ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని ప్రకటించారు. గతంతో పోలిస్తే సాగునీటి వనరులను వినియోగించడంలో తమ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పని చేసిందని ఉత్తమ్ తమను తాము కితాబు ఇచ్చుకున్నారు.

## నెలల తర్వాత బహిరంగంగా కనిపించిన ఖమేనీ

మొదటిపేజీ తరువాయి..

బహిరంగంగా కనిపించారు. శనివారం టెహ్రాన్‌లో జరిగిన 'అషురా' మతపరమైన కార్యక్రమంలో ఆయన పాల్గొని, తన ఆచూకీపై నెలకొన్న ఊహాగానాలకు ముగింపు పలికారు. ఇజ్రాయెల్‌తో జూన్ 13న మొదలైన 12 రోజుల వైమానిక యుద్ధం ఇరాన్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ఈ దాడుల్లో పలువురు ఉన్నత సైనిక అధికారులు, అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ క్లిష్ట సమయంలో ఖమేనీ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. భద్రతా కారణాల రీత్యా ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించారని వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆయన కేవలం ముందుగా రికార్డ్ చేసిన వీడియో సందేశాల ద్వారానే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దీంతో ఆయన భద్రతపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమైంది. తాజాగా, షియా ముస్లింలకు అత్యంత పవిత్రమైన 'అషురా' రోజున టెహ్రాన్‌లోని ఓ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఖమేనీ హాజరయ్యారు. తన సంప్రదాయ నల్లని వస్త్రధారణలో ఆయన వేదిక వద్దకు నడిచి వస్తున్న దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసింది. ఆ సమయంలో అక్కడున్న వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత ఆయన బహిరంగంగా కనిపించడం ఇదే తొలిసారి. ఈ పరిణామం ద్వారా దేశంలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, నాయకత్వం బలంగా ఉందని చెప్పే ప్రయత్నం చేసినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.



# లేబర్ కోడ్‌లతో కార్మికులను వంచిస్తే బీజేపీకి పతనం తప్పదు: ఐఎఫ్‌టీయు

ఆలేరు, జులై 06(ప్రజా జ్యోతి): కార్మిక, కర్షక వర్గాలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లతో వంచిస్తే బిజెపికి పతనం తప్పదని ఐఎఫ్టి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ జనార్ధన్ అన్నారు. దేశంలో అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లకు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, విదేశీ విధానాలను అమలు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తోంది. కార్మిక వర్గాన్ని చట్టబద్ధంగా దోచుకునే విధంగా రూపొందించిన ఈ నాలుగు లేబర్ కోడ్‌లు, 50 కోట్లకు పైగా ఉన్న కార్మికులను బానిసలుగా మారుస్తాయి. కార్మిక చట్టాలు, హక్కులు లేకుండా చేసే ప్రయత్నమే దీనివెనుక ఉన్నది అని విమర్శించారు. ఈ కోడ్‌లను రద్దు చేయించాలని, మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా శక్తివంతమైన సమ్మె నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, హమాలీలు, ఆటో మరియు మోటార్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, బీడి, చేనేత కార్మికులు పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పద్మశ్రీ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు



మాట్లాడుతూ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న కార్మికులు, స్కీమ్ వర్కర్లు, కేజీబీవీ, ఆశా, అంగన్వాడీ, హాస్టల్, కాలేజీ కార్మికులు మొదలైన వారు సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కల్లెపు చంద్రయ్య, కొంగర సాయిరాం, పంజాల మురళి, కుర్రి మార్కండేయ, దార భాస్కర్, ఊరడి రామ చంద్రు, ఓరుగంటి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలి

### నాకు రాజకీయాలు తెలియవు..సేవ చేయడమే తెలుసు

### తప్పు చేస్తే నిలదీయండి..గౌరవం పెరిగేలా జర్నలిస్టులు పనిచేయండి

### ఆలస్యం కావచ్చు కానీ.. అభివృద్ధి ఖాయం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జులై 06,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ అభివృద్ధిలో జర్నలిస్టులూ భాగస్వాములు కావాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్).



మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జేఎఫ్) నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికిముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా తాను చేసిన సామాజిక సేవను ప్రజలకు చేరువ చేయడం తోపాటు కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకుపోవడం లో జర్నలిస్టుల పాత్ర బృహత్తరమైన దన్నారు. తనకు రాజకీయాలు తెలియవంటూ ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారని, నిజంగానే తనకు రాజకీయాలు తెలియవని, తనది రాజకీయకుటుంబం కాదని అన్నారు.తనకు ప్రజలకు సేవ చేయడమే తెలుసునని, అభివృద్ధి కోసమే తాను పనిచేస్తానని తెలిపారు.పరిపాలనలో తాను తప్పు చేసినా, అవినీతికి పాల్పడినా నిలదీయండన్నారు. అలాంటి స్వేచ్ఛ తన వద్ద ఉందన్నారు.సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఇప్పుడిప్పుడే తాను రాజకీయాలు నేర్చుకుంటున్నానని, ఆలస్యం కావచ్చునేమో కానీ మిర్యాలగూడ అభివృద్ధి చేయడం పక్కా అని ఘంటాపదంగా తెలిపారు. ఈ అభివృద్ధిలో జర్నలిస్టులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని కోరారు. జర్నలిస్టులకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా కల్పించారు.గత పాలకుల లాగా మాయ మాటలు చెప్పనని కచ్చితంగా హామీ ఇస్తే చేసి తీరుతానని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని మండలాలలో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేలా త్వరలోనే ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా అమీదుద్దీన్, జిల్లా అధ్యక్షుడు అయూబ్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, నజీముద్దీన్, కందుల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌కు డిప్లొమా కోర్సు సమానమే

మొదటిపేజీ తరువాయి..

సమానమేనని కోర్టు వెల్లడించింది. రాష్ట్రం అందించే కోర్సులను గుర్తించడంలో ప్రభుత్వ శాఖలు వేర్వేరు ప్రమాణాలను తీసుకోలేవని కోర్టు పేర్కొంది. డీసెట్ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) కన్వీనర్ అందించే డిప్లొమా ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కోర్సును ఇంటర్మీడియట్‌తో సమానంగా అంగీకరించలేదని, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ కోసం తన దరఖాస్తును తిరస్కరించారని కాంపెల హరీష్ దాఖలు చేశారు. ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసిన తనను ఇంటర్మీడియట్ అర్హత లేనందున కౌన్సెలింగ్ సీటు ఇవ్వడాన్ని నిరాకరించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె. లక్ష్మణ్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ కుమార్ పానుగంటి వాదనలు వినిపిస్తూ.. బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జారీ చేసిన అక్టోబర్ 27, 2001 నాటి జీఓ 112 ప్రకారం డిప్లొమా ఇంటర్మీడియట్ కోర్సుతో సమానమని పేర్కొన్నట్లు తెలిపారు. పిటిషనర్ డీఈఈ కోర్సు ఎంట్రన్స్‌లో ర్యాంకు పొందారని, సర్టిఫికెట్‌ల ధ్రువీకరణకు వెళితే ఇంటర్మీడియట్ కోర్సు లేదంటూ నిరాకరించారన్నారు. ఉన్నత విద్య తరపు ప్రభుత్వ న్యాయవాది కూడా ఈ కోర్సు ఇంటర్మీడియట్ కోర్సుతో సమానంగా ఉందని అన్నారు.అయితే పాఠశాల విద్యా శాఖ తరపు న్యాయవాది దీనిని విభేదిస్తూ సాంకేతిక విద్యా మండలి అందించే డిప్లొమా కోర్సుల్లో తెలుగు లేదా ఇంగ్లీష్ వంటి భాషలు లేవని వాదించారు. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ లేదా ప్రీ-స్కూల్ విద్యలో ప్రవేశానికి భాషల అధ్యయనం అవసరమన్నారు. డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ టీచర్ (%ా+ు%) పదవికి అర్హులు అవుతారని, వారు భాషలను అధ్యయనం చేయకుండా విద్యార్థులకు బోధించలేరని వాదించారు. కోర్టు ఆ వాదనను ఖండించింది. 2001లో ప్రభుత్వమే %+ా% జారీ చేసినప్పుడు ఎవరైనా దానికి విరుద్ధంగా ఎలా వెళ్లగలరని కోర్టు ప్రశ్నించింది. డిప్లొమా జారీ చేసిన సాంకేతిక బోర్డు.. అది ఇంటర్మీడియట్‌కు సమానమైన కోర్సుగా పేర్కొంది. అందువల్ల డీఈఈసెట్‌లో ఇంటర్ అర్హత లేదని ప్రవేశం నిరాకరించడానికి వీల్లేదని కోర్టు స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన సదరు విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని కన్వీనర్‌ను కోర్టు ఆదేశించింది.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి: కలెక్టర్ రాహుల్ రాజ్

### కస్తూరిబా గాంధీ విద్యాలయాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### మెరుగైన విద్య బోధనే లక్ష్యంగా కేజీబీవీలు

### ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నుండి మంచి స్పందన

వెల్దుర్తి, జూలై 6(ప్రజాజ్యోతి): ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో



విస్తృతంగా పర్యటించి కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించి వైద్య సేవలు అందజేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు



మెరుగైన సౌకర్యాలు కల్పించి నూతన హంగులతో తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. యూనిఫామ్, టెస్ట్ బుక్స్ ,నోట్ బుక్స్ రివైజ్ డైట్ మెనూ, ఈ సౌకర్యాలు అన్ని విద్యార్థులకు అందిస్తున్నామని నాణ్యమైన మెనూ, గుణాత్మక విద్య ప్రమాణాలు మెరుగుకై కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, విద్యార్థులు కూడా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభావంతులైన వారు ఉన్నారని , రానున్న రోజుల్లో వారి విజయాలను కాంక్షిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రభుత్వం సకల సౌకర్యాలను మెరుగుపరుస్తుందని తెలిపారు గుణాత్మక విద్య కై 7, 8, 9 తరగతుల వారికి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేసి చదవడం రాయడం, గణితంలో ఉన్న సమస్యలను నివృత్తి చేయడం, చర్యలు చేపట్టామన్నారు. బడి ఈడు పిల్లలందరూ వ్యవసాయ పనులు గాని, మరే ఇతర పనులకు పిల్లలు పంపవద్దని ప్రతి ఒక్క విద్యార్థిని బడికి పంపించి విద్యాబుద్ధులు చెప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉ ందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉ పాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల్లో మార్పులేదు

మొదటిపేజీ తరువాయి..

మార్పులు చేసినట్లు వస్తున్న వార్తల క్రమంలో ఈసీ క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు బిహార్ ఎన్నికల సంఘం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.ప్రత్యేక సమగ్ర సవరణలో ఓటర్లు 2025 జులై 25లోగా ఎప్పుడైనా తమ పత్రాలను ఇవ్వొచ్చని చెప్పింది. ఒకవేళ పత్రాలు ఇవ్వకపోతే అభ్యంతరాల పరిశీలన సమయంలో కూడా అందించవచ్చని సూచించింది. ఈ ప్రక్రియలో మార్పులపై వస్తున్న వార్తలను నమ్మవద్దని, తప్పుడు సమాచారంతో ప్రజలను అయోమయానికి గురిచేయవద్దని కోరింది. 2025 జూన్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు జరుగుతుందని తేల్చిచెప్పింది. ఓటర్ జాబితా ముసాయిదా 2025 ఆగస్టు 1 నాటికి విడుదల చేస్తామని తెలిపింది. పాత ఓటర్లు పత్రాలు సమర్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పింది.మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. బిహార్ ప్రజల ఓటు హక్కులను లాక్కోవడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని విమర్శించింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి చేస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పిలుపునిచ్చారు.



ప్రత్యేక సమగ్ర సవరణపై తొలి రోజు నుంచి కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. "అనేక సంవత్సరాలుగా ఓట్లు వేస్తున్న ప్రజలు ఇప్పుడు పత్రాలు చూపించమని అడుగుతున్నారు. పేదలు, బలహీనులు, దళితులు, వెనుకపడిన వర్గాల ప్రజల ఓటు హక్కులను బలవంతంగా లాక్కోవడానికి బీజేపీ- ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుంది. ఈ ప్రక్రియ వల్ల దాదాపు 8 కోట్ల మంది ప్రజలపై ప్రభావం పడుతుంది."కాగా, ఇప్పటికే ఈ ప్రక్రియకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ సవరణ కోసం జూన్ 24న ఈసీ జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) ఈ పిటిషన్ వేసింది. అయితే, విదేశీ అక్రమ వలసదారులు, అనర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించి అర్హులైన పౌరులకు మాత్రమే ఓటు హక్కు కల్పించడం కోసం ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టినట్లు ఎన్నికల సంఘం చెబుతోంది. కానీ, ఈసీ ఉత్తర్వు భారత రాజ్యాంగంలోని 14, 19, 21, 325, 326 అధికరణలను, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, ఓటర్ల నమోదు నిబంధనలు-1960లోని నిబంధనలను ఉల్లంఘించేలా ఉందని ఏడీఆర్ విమర్శించింది. ఎన్నికల సంఘం సరైన విధానాన్ని పాటించకపోవడం, సంబంధిత పత్రాల సమర్పణకు తగినంత సమయం ఇవ్వకపోవడం, తక్కువ వ్యవధి వల్ల లక్షల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఏడీఆర్ అభిప్రాయపడింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967